

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 4 జనవరి 2026 పేజీలు 8


## యూరియా కోసం రైతుల అగచాట్లు

- రెండు బస్తాల నిబంధన పై తీవ్ర అసంతృప్తి
- ఉదయం నుంచీ లైన్లు, ఓటీపీ అడ్డంకులు, రెండు బస్తాల నిబంధనతో రైతుల ఆగ్రహం
- క్షేత్రస్థాయిలో ఫలించని కలెక్టర్ ఆదేశాలు
- యూరియా సమస్యకు పరిష్కారం ఎక్కడ?
- కలెక్టర్ ఆదేశాలకే అతి, గతి లేదు
- యూరియా సమస్యలో ఎవరి బాధ్యత

**పెద్దకొత్తపల్లి, సూర్యన్యూస్:** మండలంలో రైతులకు యూరియా సమస్య తీవ్ర రూపం దాల్చుతోంది. పంటలు కీలక దశలో ఉన్న వేళ యూరియా కోసం రైతులు ఎదుర్కొంటున్న అవస్థలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. కలెక్టర్ యూరియా నిల్వలను పరిశీలించి అధికారులకు సూచనలు చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఎలాంటి మార్పు కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్దకొత్తపల్లి మండలం పరిధిలోని రైతులు యూరియా కోసం ఉదయం 6 గంటల నుంచే లైన్లలో నిలబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. చలిలోనే పీఏసీఎస్ యూరియా కేంద్రానికి చేరుకుని గంటల తరబడి వేచిచూస్తూ అధికారులు ఎప్పుడు వస్తారో తెలియక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వచ్చి రైతు వివరాలను నమోదు చేసి, యాప్‌లో నమోదు చేసినా చివరికి మొబైల్‌కు ఓటీపీ రాకపోతే యూరియా ఇవ్వలేమని చెప్పడం రైతుల్లో మరింత ఆందోళన కలిగిస్తోంది.ప్రభుత్వం అమలు చేస్తున్న ఒక ఎకరాకు రెండు బస్తాల యూరియా నిబంధనపై రైతుల్లో తీవ్ర అసంత ృప్తి వ్యక్తమవుతోంది. అధికారులు రెండు బస్తాలు సరిపోతాయి అని చెబుతున్నా, నేల స్వభావం, పంట రకం, సాగు పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా ఒకే నిబంధన అమలు చేయడం వల్లే సమస్యలు వస్తున్నాయని రైతులు వాదిస్తున్నారు. పంటను కాపాడుకోవాలంటే మరింత యూరియా అవసరమని చెబుతున్న రైతుల మాటలను అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు



వినిపిస్తున్నాయి.ఒకవైపు యూరియా పుష్కలంగా ఉందని అధికారులు చెబుతుండగా, మరోవైపు రైతులు లైన్లలో నిలబడి ఇబ్బందులు పడటం ఏమిటన్న ప్రశ్నలు మండలవ్యాప్తంగా చర్చకు వస్తున్నాయి. యూరియా కోసం లైన్లో నిలబడాలా? లేక సమయానికి పంటకు ఎరువులు వేసి పంటను కాపాడుకోవాలా? అన్న అయోమయంలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఒక ఎకరాకు రెండు బస్తాల నిబంధనపై పునరాలోచన చేయాలని, క్షేత్రస్థాయిలో రైతుల అవసరాలను ద ృష్టిలో పెట్టుకుని విధానాల్లో మార్పులు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. యూరియా సరఫరా సజావుగా జరిగేలా, రైతులు ఇబ్బందులు పడకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



● పెరుమాండ్లపల్లి గ్రామానికి చెందిన రాజు అనే రైతు మాట్లాడుతూ ఉదయం నుండి లైన్‌లో వేచి చూస్తున్నాను. ఒక ఎకరానికి రెండు బస్తాల యూరియ సరిపోవడం లేదు.



పెద్దకొత్తపల్లిలో పిఏసిఎస్ 30- 12-2025 రోజు యూరియా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అధికారులకు సూచనలు చేసిన కలెక్టర్

## ఆరోగ్యమే మహాభాగ్యం

- కిసాన్ సమ్మాన్ నిధి 10,000 రూపాయలకు పెంపు
- ఎంపీ డీకే అరుణ



**ఆత్మకూరు /సూర్యన్యూస్:** ఆరోగ్యమే మహాభాగ్యమని మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అన్నారు. శనివారం మండల పరిధిలోని మూలమల్ల గ్రామంలో పాఠశాల ఆవ రణలో నూతనంగా ఏర్పాటుచేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ.. కలుషిత నీటి వలన అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని ,కావున పాఠశాల విద్యార్థులకు మరియు గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ,గతంలో గ్రామస్తులు కోరడంతో అరవిందో ఫార్మా ఫౌండేషన్ మరియు సూర్యచంద్ర ఫౌండేషన్ వారి సహకారంతో గంటకు 1000 లీటర్ల సామర్థ్యం గల సామాజిక నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. గ్రామస్తులు నీటిని వ ృధా చేయకుండా అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ అభివ ృద్ధికి తన వంతు సహాయాన్ని అందిస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రేషన్ షాప్ ద్వారా ఉచిత బియ్యం పంపిణీ, రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా సంవత్సరానికి 3 సార్లు 2000 చొప్పున అందిస్తుందని, తెలంగాణలో ఇంకా రైతులు 7,70,000 మంది వివరాలు కేంద్రానికి పంపలేదని ,వాటి వివరాలు పంపితే మిగతా రైతులకు కూడా కిసాన్ సంబంధించిన డబ్బులు చేరుతాయని ఆమె తెలిపారు. కిసాన్ సామాన్ నిధి రేపు బడ్జెట్ తర్వాత రైతులకు 6000 నుంచి 10,000 రూపాయలకు మోడీ పెంచుతున్నట్లు ఆమె తెలిపారు. సబ్సిడీ కింద రైతులకు రుణాలు, మహిళలకు చిన్న వ్యాపారస్తులకు ముద్ర ద్వారా రుణాలు ఇవ్వడం జరుగుతుందని ,రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం,

మిగతా 2లో

## ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** పురపాలికల ఎన్నికల నిర్వహణకు వార్డు వారిగా ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మున్సిపల్ అధికారులను ఆదేశించారు.శనివారం వనపర్తి మున్సిపాలిటీ కార్యాలయంలో పరిశీలన నిమిత్తం పెట్టిన వార్డు వారిగా ముసాయిదా ఓటరు జాబితాను కలెక్టర్ పరిశీలించారు.అక్టోబర్ 1, 2025 నాడు ప్రచురించిన అసెంబ్లీ తుది ఓటరు జాబితా ప్రకారమే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని దాని తర్వాత నమోదు చేసుకునే కొత్త ఓటర్లు, మరణించిన ఓటర్ల పేర్లు పరిగణనలోకి తీసుకోవడం జరగదని తెలియజేశారు.అక్టోబర్ లో ప్రకటించిన అసెంబ్లీ తుది ఓటరు జాబితా నుండి పార్ట్ వారిగా వార్డుల మ్యాపింగ్ చేపట్టాలని, ఇంటి చిరునామా ఆధారంగా వార్డు ఓటరు జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు .ముఖ్యంగా ఒక ఇంట్లో ఉన్న ఓటర్లు అందరూ ఒకే వార్డులో ఓట్లు ఉండేవిధంగా చూడాలని, అదేవిధంగా మున్సిపల్ కౌన్సిలర్ గా పోటీ చేయసాలచుకున్న అభ్యర్థుల పేర్లు వారి స్వంత వార్డులోనే ఓట్లు ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. ప్రజలు,

మిగతా 2లో

## అధికారుల సమన్వయంతో పంచాయతీ ఎన్నికలు విజయవంతం

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** అధికారుల సమన్వయంతోనే గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించామని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో మూడు దశల్లో నిర్వహించిన రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, విజయవంతం చేయడంలో ప్రతి అధికారి క ృషి ఎనలేనిదని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లాకేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గ్రామపంచాయతీ ఎన్నికల విజయోత్సవ అభినందన సభను జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందరరేగా ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు, అన్ని స్థాయిల అధికారులను, సిబ్బందిని అభినందించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అధికారులు అందరు సమన్వయంతో పనిచేయడం వల్లనే ఎన్నికలు సజావుగా నిర్వహించగలిగామని తెలిపారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, జిల్లా పంచాయతీ అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించి తక్కువ సమయంలోనే ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించగలిగారని జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పంచాయతీ ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న ప్రతి నోడల్ అధికారిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. వారి వారి ఆధ్వర్యంలో అప్పగించిన పనులను సజావుగా పూర్తిచేస్తూ ఎన్నికల నిర్వహణలో ముందు నిలిచారని కలెక్టర్ ఈ సందరరేగా తెలిపారు.

మిగతా 2లో

## ఆరోగ్యమే మహాభాగ్యం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాలలో అభివ ృద్ధి పనులు సిసి రోడ్లు ,వీధి దీపాలు ,అంగన్వాడి కేంద్రాలు నిర్మించడం ,వంటివి కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆమె తెలిపారు .చిన్నారులకు పోషకాహారం లోపం లేకుండా కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి ద్వారా గర్భవతులకు బాలింతలకు పౌష్టికాహారాన్ని అందిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని ఆమె తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఇండ్లను ఇందిరమ్మ ఇల్లుగా పేరు మార్చి ఇస్తున్నారని అన్నారు .ఇందిరమ్మ ఇళ్ల ను కమిటీ సభ్యులు సూచించిన వారికి ఇల్లు ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. బిజెపి ప్రభుత్వం అలా చేయదని అన్నారు .రాబోయే ఎంపిటిసి ,జడ్పిటిసి ఆత్మకూరు అమర చింత మున్సిపల్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను బలపరచాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రాబోతుందని ఆమె సూచించారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాల్ రెడ్డి ,ఉపసర్పంచ్ అశోక్ ,గ్రామ ప్రముఖులు పద్మజా రెడ్డి, బిజెపి నాయకులు మేరువరాజు ,అనిల్ కుమార్ ,అశోక్ భూ, సూరి, గ్రామ బిజెపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలి

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ పార్టీల ప్రతినిధులు సైతం మున్సిపాలిటీ కార్యాలయంలో పెట్టిన ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించుకొని వార్డులలో పేర్లు మార్పులు చేర్పులు ఉంటే జనవరి 5లోపు మున్సిపాలిటీ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. సమస్యల పరిష్కారం అనంతరం తుది ఓటరు జాబితా జనవరి, 10వ తేదీన అన్ని మున్సిపాలిటీల్లో వెలువరచడం జరుగు తుందని తెలియజేశారు. వార్డు వారిగా తప్పులు లేని ఓటరు జాబితా సిద్ధం చేసుకుంటే మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవచ్చు అన్నారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అధికారుల సమన్వయంతో పంచాయతీ ఎన్నికలు విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు సమర్ధంగా అందజేస్తే ఎన్నికల్లో ఎలాంటి సమస్యలు రావని మన జిల్లాలో ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులను సమర్థవంతంగా అమలు చేయడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా జిల్లాలో మంచి పేరు వచ్చేలా సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పనిచేయడం ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పని చేసేలా కలెక్టర్ నాయకత్వం వహిస్తూ, అధికారులను సమన్వయంతో పనిచేసేలా పర్యవేక్షించడం వల్లే ఎన్నికలను ఇంత విజయవంతం చేయగలిగామని అదనపు కలెక్టర్లు అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్ కృషిని ప్రత్యేకంగా ప్రస్తావించారు. అనంతరం కలెక్టర్ బాదావత్ సంతోష్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, డిప్యూటీ సీఈవో, గోపాల్ నాయక్, ఆర్డీవోలు తాసిల్దార్లు ఎంపీడీవోలు జిల్లా అధికారులు ఎన్నికల విధులు నిర్వహించిన నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు నాడు ఉపాధ్యాయుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**పాలమూరు సూర్య న్యూస్:** తెలుగు నాడు ఉపాధ్యాయుల సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 క్యాలెండర్లను కలెక్టర్ విజయేందిర బోయి ఆ సంఘం నాయకులతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పదోన్నతుల ద్వారా ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులను ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని పెండింగ్లో ఉన్న జిపిఎఫ్ టిఎస్జిఎల్ఐ మెడికల్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ మంజూరు చేయాలని తీర్మానించారు సమావేశంలో తెలుగు నాడు ఉపాధ్యాయుల సంఘం తెలంగాణ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, కార్యదర్శి వెంకట్ నారాయణ, నాయకులు రాధాక ృషా?రెడ్డి, నర్సింలు, గోవర్ధన్,రాజు, శ్రీనివాసులు, బసవరాజు, గులాం అహ్మద్, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**మాగనూర్ సూర్యన్యూస్:** కందూరు రామ్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం దగ్గర ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాబట్టి పరిసర గ్రామాల ప్రజలు కంటితో బాధపడుతున్న కంటి పొరలో శుక్లాలు వచ్చిన వారందరూ ఈ కంటి వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలన్నారు పొరలు ఉన్నవారికి ఏనుగొండ ఆసుపత్రికి తీసుకెళ్లి కంటిలో పరులు తీసి ఆపరేషన్ చేసి అనంతరం వారం రోజులకు సరిపడా మందులు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. కాబట్టి కంటి బాధితులు ఓటర్ గుర్తింపు కార్డు ,రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్కార్డు, ఇతర ఏ గుర్తింపు కార్డులైన తమ వెంట తీసుకురావాలన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వైభవంగా మైసమ్మ బ్రహ్మోత్సవాలు

**నవాబుపేట్ సూర్యన్యూస్:** మండలంలోని ఫతేపూర్ మైసమ్మ బ్రహ్మోత్సవాలు రెండవ రోజు అత్యంత వైభవంగా కొనసాగాయి.శనివారం ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, కాకర్లపహాడ్ సర్పంచ్ బాలయ్య, ఈవో నర్సింలుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషంగా అలంకరణ కార్యక్రమాన్ని, ఆలయ పూజారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబేద్కర్, ఆలయ పాలకమండలి సభ్యులు,గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది గోపాల్, మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిసి బస్సు ఢీకొని వ్యక్తి మృతి



**ఇటిక్యాల సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామము పుల్లారెడ్డి పెట్రోల్ బంకు సమీపంలో ఆర్టిసి బస్సు ఢీకొని వ్యక్తి మ ృతి శనివారం నాడు ఉదయము సుమారు 11.30 సమయంలో కర్నూల్ నుంచి హైదరాబాద్ కు వెళ్లే 44 జాతీయ రహదారిపై ఎర్రవల్లి గ్రామానికి చెందిన ఉప్పరి లక్ష్మన్న (60) వయసు వ ృత్తి కూలి ఈయన రోడ్డు దాడుతూ క్రమంలో కర్నూల్ నుంచి హైదరాబాద్కు వెళ్లే ఆర్టీసీ బస్సు వేగంగా ఢీకొట్టడంతో లక్ష్మన్న అనే వ్యక్తి అక్కడకక్కడే చనిపోవడం జరిగింది అప్పుడే పోలీసు అధికారులు మ ృతి చెందిన వ్యక్తిని అంబులెన్స్ ద్వారా అందుబాటులో ఉన్న హాస్పటల్ కి తీసుకొని పోవడం జరిగింది.

## పుష్య మాసం పురస్కరించుకొని శివ దీక్ష స్వీకరించిన భక్తులు



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని క్యాతన్ పల్లి శ్రీ శ్రీ శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రేశ్వర స్వామి దేవాలయంలో శనివారం పౌర?మి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శరణయ్య స్వామి ఆధ్వర్యంలో పుష్య మాసం పురస్కరించుకొని మహాశివరాత్రికి ముందుగా మండల కాలం దీక్ష పూర్తి చేసుకొని ఇరుముడి కట్టుకొని జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైల భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి దర్శనార్థమై బయలుదేరడానికి కఠిన నియమ, నిషా?లతో వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి దీక్షను చేపట్టారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న సరిత



**మల్దకల్ సూర్య న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి సరిత తిరుపతయ్య సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమెకు ఆలయ చైర్మన్ పట్వారి ప్రహల్లాద రావు స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సర్పంచులు చిట్టెమ్మ గోపాల్, రామక ృష?, నాయకులు అల్వాల రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ



**మాగనూర్ సూర్య న్యూస్ :** మండలంలోని జడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ పరిధిలో ఎంఈఓ మురళీధర్ రెడ్డి చే శనివారం నూతన సంవత్సర తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్యుటిఎఫ్) 2026 క్యాలెండర్,డైరీ ను ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కారమయ్యే దిశగా ఉపాధ్యాయులందరూ సహకరిస్తే ఉద్యోగులకు రావాల్సిన పిఆర్సీ, బకాయిలు, డీఏలను హెల్త్కార్డులను సకాలంలో సాధిస్తామని తెలియజేశారు. ఉపాధ్యాయుల సమస్యలు కేవలం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘంతో సాధ్యమన్నారు. యుటిఎఫ్ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి ,జిల్లా కార్యదర్శి రాజేష్ కుమార్, మండల నాయకులు శంకర్, దుబ్బన్న, రాకేష్ శర్మ, జమ్మన్న నరసింహులు ,విజయలక్ష్మి, రమా ,మహేశ్వరి, దేవి, సంజన అనిత, వెంకట్రాములు, రవి గోపాల్,సరస్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేటసూర్య:** గోపాల్పేట మండల కేంద్రంలో వల్లపు సువర? అనారోగ్యంతో మ ృతి చెందడంతో ఆ కుటుంబానికి సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ ఆర్థిక సహాయం కింద 5000 అంద చేశారు ఈ కార్యక్రమంలో వల్లపు మూర్తి నరసింహ ఆర్టీసీ రామక ృష? వెంకటేష్ బాబు తదితరులున్నారు.

## పాలమూరు-రంగారెడ్డిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్న మాజీ మంత్రి.హరీష్ రావు

### - పాల్గొననున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి** :పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మంత్రి.హరీష్ రావు ఇవ్వనున్నారని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తెలిపారు.నేడు ఉదయం 10.30లకు తెలంగాణ భవన్లో "పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు"పై పవర్పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారని, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొంటారని పేర్కొన్నారు.

## ఉప్పునుంతల గ్రామ నూతన సర్పంచ్, ఉపసర్పంచ్‌కు సన్మానం



**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** నూతనంగా ఎన్నికైన ఉప్పునుంతల గ్రామ సర్పంచ్ చింతగాల్ల శ్రీనివాసులు మరియు ఉపసర్పంచ్ శైలజలను పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ చింతగాల్ల శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదివి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురా వాలని ఆకాంక్షించారు. పాఠశాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తనవంతు క ృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల రాజస్వ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టా అనంత రెడ్డి, నాయకులు నర్సింహా రెడ్డి, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గంగమ్మకు ఘనంగా పూజలు



**సూర్య, వనపర్తి ప్రతినిధి** :వనపర్తి పట్టణ మత్స్య పారిశ్రామిక సహ కారం సంఘ సభ్యుల ఆధ్వర్యంలో పట్టణంలోని నల్ల చెరువు మినీ ట్యాంకుబండుపై నూతనంగా గంగమ్మ గుడిని కట్టుకోబోతున్న తరుణంలో గంగమ్మ గుడి స్థలం లోనే ఘనంగా పూజలు నిర్వహిం చారు. గుడి ఎదురుగా ఉన్న నల్ల చెరువులో గంగమ్మకు నైవేద్యం, కొబ్బరికాయలతో సంఘం నాయ కులు తెప్ప వదలారు. వనపర్తి తెలుగు మత్స్యకార ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు నందిమల్ల చంద్రమౌళి, మాజి మున్సిపల్ వైస్ చైర్మన్ కృష?, మత్స్యశాఖ సహకార సంఘం అధ్యక్షుడు.బొలెముని కృష?య్య, ఉపాధ్యక్షుడు, ఉండే కోటి లక్ష్మయ్య, సెక్రెటరీ ఉంది కోటిరంగ స్వామి, కోశాధికారి చంద్రయ్య,డైరెక్టర్లు.నాగ స్వామి, నాగరాజు, నాగేంద్రం, బీసయ్య,పరశురాముడు, రంగం కురుమయ్య, రంగం శీను,రంగం తిరుపతయ్య, రాములు, ముందకోటి శివ,పరశురాముడు, మెకానిక్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు, అత్యాచారాలను అరికడదాం : అంగన్వాడి టీచర్ అలివేలు



**కల్వకుర్తి సూర్యన్యూస్:** బాల్యవివాహాలు, మహిళలపై అత్యాచారాలను అరికడదామని అంగన్వాడి టీచర్ అలివేలు తెలిపారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ అంగన్వాడి కేంద్రంలో మహిళ సాధికారిత కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాల చట్టాల ప్రాముఖ్యత, ఆడపిల్లలకు ప్రభుత్వం అందించే సదుపాయాలు, మహిళలకు ఏర్పాటు చేసిన ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, అదేవిధంగా కిశోర బాలికలపై తల్లిదండ్రులు బాధ్యత వహించాలని అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో వెంకటమ్మ, సరాహాన, షేమ, నసీరా, జైనాబు, ఉమేరా, రేషా, హేనా, ఫాతిమా, నసీమ్, మహేశ్వరి, సాబేర్ బేగం, చిన్నారులు ఉన్నారు.

## భవిత సెంటరు భవన నిర్మాణానికి భూమి పూజ

### - మండల విద్యాధికారి శివప్రసాద్



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** దివంగల విద్యాభివృద్ధి కోసం భవిత సెంటరు ప్రభుత్వ మంజూరు చేసిందని భవన నిర్మాణం కోసం శనివారం నాడు పూజా కార్యక్రమం తో ప్రాణులు ప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకోవడం జరిగిందని మండల విద్యాధికారి శివప్రసాద్ అన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ. సమాజంలో అన్ని వర్గాల అందరి విద్యాభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు. నూతన సర్పంచు నాగరాజు ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. పనులు నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టు సూచించారు. వీలైనంత త్వరలో వచ్చాకాడమీకి కల్లా నూతన భవనంలో విద్య బోధనలు సాగేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందరరేగా ఉపాధ్యాయులు రేణుక ఇంజనీరింగ్ ఐజాక్. ప్రజాప్రతినిధులు రైతు సంఘం సభ్యులు సత్యారెడ్డి ఈశ్వర్ రెడ్డి స్థానికులు పాల్గొన్నారు.

# మహిళల విద్య తరాల మార్పునకు నాంది

### - ఎన్టీఆర్ కళాశాల స్వయం ప్రతిపత్తి హెూదాతో సౌకర్యాలు మెరుగైన బోధనపై కరపత్రాల పంపిణీ





**మహబూబ్ నగర్ సూర్యన్యూస్:** ప్రభుత్వ విద్యా విధాన నిర?యాలకు అనుగుణంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల బలోపేతం దిశగా రాష్ట్ర కమీషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశానుసారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీఅండ్ పీజి అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు శనివారం ప్రచారం చేపట్టారు. గత వారం రోజులుగా కళాశాలలోని సౌకర్యాలు, మెరుగైన బోధనపై కరపత్రాలు, పోస్టర్లు ముద్రించి నేరుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు వెళ్లి విద్యార్థినులకు అవగాహన, ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేయబోతున్న, చేసిన విద్యార్థుల వివరాలు సేకరించి నేరుగా వారితో మాట్లాడి కళాశాల ప్రత్యేకతలను వివరిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని మొట్టమొదటి మహిళా డిగ్రీ కళాశాల గా మహబూబ్ నగర్ లోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అనేక ప్రత్యేకతలతో ఆదర్శంగా నిలుస్తుంది 1981లో 81 మంది విద్యార్థులతో ఏర్పాటైన ఈ కళాశాలలో అత్యాధునిక వసతులు ఉన్నాయి. అపారమైన అనుభవం కలిగిన పీహెచ్డీ,నెట్, సెట్, వంటి ఉన్నత అర్హతలతో కూడిన అధ్యాపకులు పాఠాలు బోధిస్తూ విద్యార్థిని ల భవితకు బాటలు వేస్తున్నారు. సాంప్రదాయ డిగ్రీ, పీజీ లతో పాటు ఉపాధికి దోహదపడే వినూత్నమైన కోర్సులు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి.ఉమ్మడి జిల్లా కేంద్రం నడిబొడ్డున ఏర్పాటు చేసిన ఈ కళాశాలలో 3000 మంది విద్యార్థినిలు చదువుతున్నారు. 61 తరగతి గదులు, 31 లెక్చర్ హాల్స్, భౌతిక రసాయన వృక్ష జంతు శాస్త్రాలకు సంబంధించిన 13 ప్రయోగశాలలు, నైపుణ్యాలు పెంచే టిఎస్కేసిసెల్, ప్లేస్మెంట్ సెల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ (ప్రత్యేక జిమ్), స్టూడెంట్స్ వెయిటింగ్ హాల్, డిజిటల్ తరగతి గదులు, డిజిటల్ లైబ్రరీ, క్యాంటీన్ అందుబాటులో ఉన్నాయి. ఐ ఎస్ఓ, ఐఎన్ఓ గుర్తింపు, తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మాధ్యమంలో బోధన కొనసాగుతుంది. 3 పీజి, 14 యూజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. కళాశాల సమీపంపంలోనే బస్టాండు, రైల్వే స్టేషన్, క్రీడా మైదానం, ఆసుపత్రి, అర కిలోమీటర్ దూరంలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతి గ ృహాలు కలిగి ఉండటం విద్యార్థినులకు సానుకూల అంశాలు. సుదూర ప్రాంతాల నుంచి బస్సుల్లో వచ్చేవారు బస్టాండ్ లో దిగి కళాశాలకు కాలినడకన వెళ్లొచ్చు, సాఫ్ట్ వేర్, బ్యాంకింగ్ ఉపాధి రంగాల్లో ఉద్యోగాల సాధనకు అవసరమయ్యే నైపుణ్యాలు, కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ అలాగే రాష్ట్రంలోని సివిల్ సర్వీసెస్ పరీక్షలకు బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ఎన్.సీ.సీ, ఎన్.ఎస్.ఎస్ విభాగాలు, ఆత్మ రక్షణకు కరాటే లో శిక్షణ, ప్రయోగశాలల్లో పీజీ స్థాయి వసతులు ఉన్నాయి. ప్లేస్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో కళాశాలలో నిర్వహిస్తున్న జాబ్ మేళాలో 20 వేల నుండి 50వేల వరకు వేతనంతో 220 మంది విద్యార్థినిలు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. బింగ్రేడ్ ఉన్న ఈ కళాశాల ఉమ్మడి జిల్లాలోనే స్వయం ప్రతిపత్తి సాధించిన రెండవ కళాశాలగా పేరుగాంచిందంటూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి. రాజేంద్రప్రసాద్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహాన్, వైస్ ప్రిన్సిపాల్, డాక్టర్ పద్మ అనురాధ కళాశాల ప్రత్యేకతలను వివరించారు.

## యూరియా కొరత లేదు- రైతులకు సరిపడా యూరియా పంపిణీకి చర్యలు

### - ఏవో గుండూరు అనిల్





**లింగాల, సూర్య న్యూస్ :** మండలంలో యూరియా కొరత లేదని, రైతులకు సరిపడా యూరియా అంతే విధంగా పకడ్బందీగా చర్యలు చేపట్టినట్లు మండల వ్యవసాయ అధికారి గుండూరు అనిల్ తెలిపారు. శనివారం లింగాల లోని తాసిల్దార్ వెంకటేశ్ సింగిల్ విండో కార్యాలయం ను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాకును, రికార్డులను పరిశీలించారు. రైతులకు పంపిణీ చేసే యూరియా వివరాలను మండల వ్యవసాయ అధికారి అనిల్ ద్వారా తెలుసుకున్నారు. మండలంలోని అంబటి పల్లి సింగిల్విండలో 20.25 మెట్రిక్ టన్నులు, ఏఆర్ఎస్కె రాంపూర్లో 13.5 మెట్రిక్ టన్నులు యూరియా పంపిణీ చేయబడిందన్నారు. అదనంగా, పిఎసిఎస్ అంబట్పల్లికి 30 మెట్రిక్ టన్నుల యూరియా ఇండెంట్ ఉందని ఈ రెండు మూడు రోజులు వస్తుందన్నారు. మండలంలో యూరియా కొరత లేదని, రైతులకు అవసరమైన యూరియా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. రైతులు ఆందోళన చెందవద్దని, తమ పొలాలకు అవసరమైన యూరియా పొందడానికి చర్యలు చెపట్టామని, రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేష్, పిఎసిఎస్ సీఈవో పాండు,తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**మహమ్మదాబాద్. సూర్య న్యూస్ :** పిఆర్టియు ఉపాధ్యాయులందరికీ ఎప్పుడు వెన్నంటే ఉంటుందని అని జిల్లా అధ్యక్షులు మదన్మోహన్ యాదవ్ .జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్షుడు బీజం భీంరెడ్డి. ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు.వివిధ పాఠశాలల ఉపాధ్యాయుల బృందంతో కలిసి పి.ఆర్.టి యు.నూతన క్యాలెండర్ ని ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు మదన్మోహన్ యాదవ్ .జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ. పీ.ఆర్. టి.యు. టీ.ఎస్ సంఘం ఎల్లప్పుడు ఉపాధ్యాయుల హక్కులపరిరక్షణ. విద్యాప్రమాణాల అభివృద్ధి. సామాజిక బాధ్యతలు నిర్వహణలో ముందుంటూ ఉద్యోగస్తులు అందరికీ ఆదర్శంగా నిలిచిందని అన్నారు. పి.ఆర్.టి.యు. ఒక పెద్ద సముద్ర గని లాంటిది. అందులోకి వచ్చే వారే కానీ పోయేవారు ఎవరు లేకుంటారు.ఎందుకంటే సంఘం బాధ్యతలు చేపట్టిన అధ్యక్ష కార్యదర్శుల వలన సంఘం ఇంకా బలంగా తయారయ్యి ప్రతి ఒక్కరిలో ఒక్కొక్క యూనిట్ ని తీసుకొచ్చి అందరికోసం పనిచేసే విధంగా పి.ఆ.ర్.టి.యు పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి సుధాకర్ రెడ్డి.గౌరవ అధ్యక్షులు బుచ్చా రెడ్డి. మహమ్మాదాబాద్ సర్పంచ్ రామ్ లాల్ .మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే ఎమ్ నారాయణ.మాజీ ఎంపీపీ శాంతి. మండల విద్యాధికారి రాజు నాయక్. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జిసురేందర్ రెడ్డి.బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమి. పాండురంగారెడ్డి పిడి శ్రీనివాస్ రెడ్డి.విజయ భాస్కర్ రెడ్డి. శంకర్ .మండల గౌరవ సలహాదారు రవీందర్ రెడ్డి. జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి,గీత. రాష్ట్ర నాయకులు విజయ్ కుమార్ గౌడ్. పాండు గౌడ్, తిరుపతి రెడ్డి, బాలరాజ్ గౌడ్ ఖాదర్, రాము, హనుమంతు, గడ్డం వెంకటేష్, మంజుల, వనజలత. వెంకట్, బసయ్య,మల్లేష్. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, Mohammad Jeelani S/o Late Mohammad Khathal Ahmed, R/o H-No: 5-4-81, Tayyab Nagar, Mahabubnagar town and Dist.Telangana, hereby state that my name was recorded in my Passport No A6291484 as GULAM JEELANI. My actual and correct name as per Aadhar and Pan Card is MOHAMMAD JEELANI.

**డాక్యుమెంట్ పోయినది**

పేరు :వి.నారాయణ గౌడ్ తండ్రి పేరు: వి. జములయ్య గౌడ్ వయసు: 56, డాక్యుమెంట్ నెంబరు: 11207/2019, ప్రయాణం: తేదీ 25-12-2025 నాడు ధన్వాడ నుండి హైదరాబాద్కి వెళ్తుండగా ధన్వాడ బస్టాండ్ దగ్గరలో పోయినది. పై డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో దయచేసి ఈ నెంబర్కు ఫోన్ చేయగలరు

**8464896147**

## పీయు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**మహబూబ్‌నగర్ పియు సూర్యన్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయం పరిపాలనా భవనములో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ని పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ మరియు పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. రమేష్ బాబు గార్ల సమక్షంలో శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్. ఎన్. చంద్ర కిరణ్ ,పరీక్షల నియంత్రణ అధికారి కె ప్రవీణ ,జాయింట్ డైరెక్టర్ అకాడమిక్ ఆడిట్ సెల్ విజయలక్ష్మి ,యూనివర్సిటీ పీజీ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మన్నె మోని క ృష?య్య ,కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ కరుణాకర్ రెడ్డి ,న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె. మాలవి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ రవికాంత్, న్యాయ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. భూమయ్య, ఫార్మసీ కళాశాల హెచ్ ఓ డి డాక్టర్ వి.ప్రభాకర్ రెడ్డి,డాక్టర్. బి. సురేష్, డాక్టర్.శివకుమార్ సింగ్, డాక్టర్. ఆంజనేయులు,డాక్టర్. యస్. రవికుమార్, డాక్టర్. యం. గాలెన్న , డాక్టర్. బి. రవీందర్ గౌడ్, డాక్టర్ పండుగ రామరాజు, డాక్టర్. సిద్ధిరామ గౌడ్, నాన్ టీచింగ్ స్టాఫ్ మనోహర్, ఎన్. రాము పాల్గొన్నారు.

## సృజనాత్మకత వెలికి తీసేందుకు బాలోత్సవం



**- 5,6, తేదీల్లో 4వ పిల్లల జాతర - 33 అంశాల్లో పోటీలు**
**- పిల్లలమర్రి బాలోత్సవం అధ్యక్షులు బెక్కం జనార్ధన్**

**పాలమూరు సూర్యన్యూస్:** పిల్లల్లో దాగివున్న స ృజనాత్మకతను వెలికి తీసేందుకు పిల్లలమర్రి బాలో త్సవం, నాలుగవ పిల్లలజాతర నిర్వహిస్తున్నామని ఆ సంస్థ అధ్యక్షులు బెక్కం జనార్ధన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సుశ్రుత ప్రజా వైద్యశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాంత్రిక విధానానికి స్వస్తి పలికి ఉత్సాహవంతమైన వాతావరణంలో విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు బాలోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. నగరంలోని బృందావన్ గార్డెన్‌లో జరగనున్న నాలుగవ పిల్లల జాతరలో మొత్తం 33 విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విజేతలకు బహుమతులతో పాటు, పార్టిసిపేట్ సర్టిఫి కెట్లు అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు యాజమాన్యాలు ముందుకు వచ్చి విద్యార్థులు పాల్గొనేలా చూడాలని కోరారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రతిభ మాట్లాడుతూ పిల్లల్లో దాగివున్న కళను ప్రదర్శించడం వల్ల జాతీయ అంతర్జాతీయ వేదికల్లోనూ ధైర్యంగా పాల్గొనేలా తీర్చిదిద్దేందుకు ప్రతిఏటా బాలోత్సవం నిర్వహిస్తున్నా మన్నారు.

## పౌష్టికాహారం అంద చేసిన సర్పంచ్



**గోపాలపేట సూర్య:** మండల పరిధిలోని పాటిగడ్డ తాండ గ్రామపంచాయతీ లోని అంగన్వాడి సెంటర్లో సర్పంచ్ పోతులావత్ ఉషా హర్య నాయక్ పౌష్టికాహారం అందజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజిని రాందాస్ మెకానిక్ లాలు పుల్యా పుల్ సింగ గోప్య అశోక్ వార్డు సభ్యులు తులసి అంగన్వాడి టీచర్ లక్ష్మి ఏఎన్ఎం శివలీల నారమ్మ బుక్ కీపర్ సునీత

# ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల తనిఖీ చేసిన గ్రామ సర్పంచ్ మంగమ్మ, రతన్ సింగ్



**ఉప్పునుంతల సూర్యన్యూస్:** ఉప్పునుంతల మండల పరిధిలోని దేవదారికుంట తాండ గ్రామంలో కొనసాగుతున్న ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాలను గ్రామ సర్పంచ్ మంగమ్మ%--%రతన్ సింగ్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రశేఖర్, హెల్త్ సూపర్వైజర్ ప్రభావతి పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ప్రీ%--%స్కూల్ పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం అందరికీ సముచితంగా అందేలా చూడాలని అంగన్వాడీ టీచర్లకు సర్పంచ్ సూచించారు. గ్రామంలోని మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.పిల్లలకు ఆటపాటలతో పాటు నాణ్యమైన విద్య అందించాలని, మధ్యాహ్న భోజనం సక్రమంగా అమలు చేయాలని ఉపాధ్యాయులకు, సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మంగమ్మ%--%రతన్ సింగ్ మరియు మండల విద్యాధికారి చంద్రశేఖర్‌లను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు యం. భరత్, వి. ధనేష్, గ్రామ కార్యదర్శి చందర్, ఉపాధ్యాయులు ప్రసాద్, జాను, అంగన్వాడీ టీచర్లు సోనా, సరోజ, నర్సులు శ్రీను, దేవి, వీణ, నాయకులు రతన్ సింగ్, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మోటివేషనల్ స్పీకర్ మేడమోని మల్లేష్‌కు 'భారత్ విభూషణ్ అవార్డు-2026





**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** సమాజంలో సానుకూల మార్పు కోసం నిరంతరం క ృషి చేస్తున్న ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ మేడమోని మల్లేష్ కి ప్రతిష‘త్మకమైన 'భారత్‌విభూషణ్‌అవార్డు -2026' లభించింది. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్, %ఞూూ% మరియు జిల్లా విద్యాశాఖాధికారి ఏ. రమేష్ కుమార్ చేతుల మీదుగా ఈ అవార్డును మల్లేష్ స్వీకరించారు. 'నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్' ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ జాతీయ స్థాయి పురస్కారం అందజేయడం జరిగింది. ట్రైనర్‌గా, మోటివేషనల్ స్పీకర్‌గా మేడమోని మల్లేష్ అనేక పాఠశాల లు, కళాశాలల్లో విద్యార్థులు, యువతకు ప్రేరణాత్మక ఉపన్యాసాలు ఇస్తూ వారి జీవితాల్లో ఆత్మవిశ్వాసం, లక్ష్యసాధన దిశగా మార్గనిర్దేశం చేస్తూ వస్తున్నారు. వందలాది మంది జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడంలో ఆయన చేసిన విశేష క ృషికి గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేశారు.ఇతరుల అభివ ృద్ధి, వ్యక్తిత్వ వికాసం కోసం ఆయన చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# స్వయం సహాయక సంఘాలు బలోపేతం కావాలి

**- శ్రీరంగాపురం సర్పంచ్ కాట్రాజు శ్రీశైలం**



**లింగాల సూర్య న్యూస్:** సహాయక సంఘాలను బలోపేతం చేస్తూ మహిళలు ఆర్థిక స్వలాంబన సాధించి స్వశక్తితో ఎదగాలని శ్రీరంగాపురం సర్పంచ్ కాట్రాజు శ్రీశైలం అన్నారు. శనివారం శ్రీరాంగాపురం గ్రామంలో పొదుపు సంఘాల మహిళలు సర్పంచ్ శ్రీశైలంను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను చైతన్యపరిచి వారి జీవితాలలో వెలుగు తెచ్చేందుకు పాటు పాడాలని అన్నారు. పొదుపు సంఘాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని సూచించారు. మహి ళలు అభివ ృద్ధి చెందినప్పుడే కుటుంబం తద్వారా సమాజం పురోభివ ృద్ధి చెందుతుందని అన్నారు. పొదుపు చేసుకొని తమ జీవితాన్ని సుఖమయం చేసుకోవాల్లన్నారు. గ్రామలోని చిన్న సంఘాలు తరచుగా సమావేశమై సంఘాల నిర్మాణం, వాటి పరిస్థితులు, ఉపాధి, పొదుపు పథకాలపై చర్చించు కోవాలని సూచిం చారు. మహిళలు ఆర్థిక సాధికా రికత సాధించేందుకు చిన్న సంఘాలు బల పడాలన్నారు. స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలన్నారు. మహిళా సమైక్య సిసి చందు నాయక్ పాల్గొన్నారు.

# కేంద్ర నిధులతో 'అయిజ' రూపురేఖలు మారుస్తాం: బీజేపీ

**- అయిజ మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశంలో కార్యకర్తలకు పిలుపు**



**ఐజ సూర్య న్యూస్ :** రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని, కేంద్ర ప్రభుత్వ నిధులతో అయిజ పట్టణ రూపురేఖలు మారుస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షులు తపాలా రామాంజనేయులు ధీమా వ్యక్తం చేశారు. శనివారం అయిజ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మున్సిపాలిటీ ఎన్నికల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలోనే మొదటి ఎన్నికల సన్నాహక సమావేశం అయిజలో నిర్వహించడం శుభపరిణామమన్నారు. గత, ప్రస్తుత పాలకులు ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి, గెలిచిన తర్వాత ప్రజలను విస్మరించారని విమర్శించారు. ముఖ్యంగా పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఇచ్చిన డిగ్రీ కళాశాల ఏర్పాటు, విద్యార్థుల వసతి గ ృహాలు, అయిజ%--%కర్నూలు మధ్య నూతన వంతెన నిర్మాణం, తుపత్రాల%--%మేడికొండ రహదారి మరమ్మతులు వంటి వాగ్దానాలు ఇప్పటికీ కాగితాలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. పారిశుధ్యం, డ్రైనేజీ, తాగునీరు వంటి కనీస మౌలిక వసతుల కల్పనలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని ఆయన సూచించారు. పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ సహకారంతో కేంద్రం నుంచి నేరుగా నిధులు తీసుకువచ్చి, అయిజ మున్సిపాలిటీలో శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు, తాగునీటి సమస్య పరిష్కారం, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళు ్ల వంటి అభివ ృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. 'అయిజ అభివ ృద్ధి అంటే ఏమిటో బీజేపీ చేతల్లో చూపిస్తుంది' అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు ఎస్. రామచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎగ్బోటే, ఎస్సీ మోర్చా నాయకులు మాదన్న, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బెల్లంకొండ నాగరాజు, ఖుషి, అంజి, రవి గౌడ్, వీరేష్ గౌడ్, మాధవాచారి, తెలుగుకృష?, ప్రదీప్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షునిగా శ్రీను



**వెల్దండ సూర్యన్యూస్:** మండల ఉపసర్పంచ్‌ల సంఘం అధ్యక్షునిగా వెల్దండకు చెందిన బసనమోని. శ్రీను ముదిరాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు శనివారం ఈ సందరరేగా మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన ఉప సర్పంచ్ లు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందరరేగా అధ్యక్షుడిగా శ్రీను ముదిరాజును ఉపాధ్యక్షుడిగా బాండోనీ పల్లి గ్రామ ఉపసర్పంచ్. కొండల్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఉప సర్పంచ్ ల సమస్యలపై నిరంతరం క ృషి చేస్తామాని వారు అన్నారు ఈ కార్యక్రమంలో. పర్వత్ రెడ్డి. క ృష? ముదిరాజ్. పుల్లయ్య. గణేష్. వివిధ గ్రామాల ఉపసర్పంచులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి



**కోడేరు, సూర్యన్యూస్:** ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకున్న కోడేరు మండల సర్పంచ్ మహేశ్వర్ రెడ్డికి ముస్లిం సోదరులు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ సందరరేగా శనివారం మండల కేంద్రంలోని ఖబ్రస్తాన్ లో సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం మాజీ కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం ఖబ్రస్తాన్ లోని ముళ్ల పొదలను తొలగించారు. దీంతో ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాసుం బాబా,ఆసిఫ్, మక్బూల్, యాసీన్, ఉమర్, గుండి అక్రమ్ ఇమ్రాన్ సల్మాన్ జహంగీర్ ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.

## హక్కుల సాధనకు టీఎస్‌యుటిఎఫ్ నిరంతర పోరాటం



**కోడేరు, సూర్య న్యూస్:** హక్కుల సాధనకు యుటిఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని టీఎస్‌యు టిఎఫ్ మండల అధ్యక్షుడు మహేష్ అన్నారు. శనివారం మండల విద్యాధికారి భాస్కర్ శర్మ చేతుల మీదుగా డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ హక్కులు సంక్షేమం గౌరవం కోసం టీఎస్ యుటిఎఫ్ ఎల్లప్పుడూ ముందుంటుందని వారు అన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం హక్కుల సాధన కోసం యుటిఎఫ్ నిరంతరం పోరాడుతుం దని వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సేవలు విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఎంతో అమూల్యమైనవని మండల విద్యాధికారి భాస్కర్ శర్మ పేర్కొన్నారు. టీఎస్‌యుటిఎఫ్ ప్రతినిధులుఆంజనేయులు, మల్లిఖార్జున్, శ్రీలత పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి పథకం నిజమైన వరం : సర్పంచ్ పర్వీన్ బేగం సలీం



**పెద్దకొత్తపల్లి సూర్య న్యూస్:** మండల పరిధిలోని చిన్నకార్పాముల గ్రామంలో శనివారం కళ్యాణ లక్ష్మి పథకం చెక్కు పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్వీన్ బేగం సలీం మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డ పెళ్లి తల్లిదండ్రులకు భారంగా మారకూడదన్న గొప్ప ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం పేద కుటుంబాలకు నిజంగా ఒక వరం లాంటిది అని అన్నారు.గ్రామానికి చెందిన లబ్ధిదారు శ్రీనివాస్ చారి కూతురు రాలుకి మంజూరైన కళ్యాణ లక్ష్మి పథకం చెక్కును సర్పంచ్ పర్వీన్ బేగం సలీం స్వయంగా చేతుల మీదుగా అందజేశారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ రూ. 1,11,116 ఆర్థిక సహాయం అందడం వల్ల ఆ కుటుంబానికి పెళ్లి ఖర్చుల విషయంలో ఎంతో ఊరట లభిస్తుంది. ఆడబిడ్డల భవిష్యత్తును భరోసాతో ముందుకు నడిపించే పథకం ఇదే అని పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి. ముఖ్యంగా ఆడబిడ్డల గౌరవం, భద్రత, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రూపొందించిన కళ్యాణ లక్ష్మి పథకం సమాజంలో సానుకూల మార్పుకు నాంది పలుకుతోంది. ప్రతి అర్హ కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు.చెక్కును అందుకున్న లబ్ధిదారు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వ సహకారం తమకు ఎంతో తోడ్పాటుగా నిలిచిందని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వానికి, గ్రామ సర్పంచ్‌కు ప్రత్యేకంగా క ృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థులు ఈ పథకం పేద కుటుంబాలకు భరోసాగా మారిందని అభిప్రాయపడ్డారు.

# మహిళల ఆర్థిక సాధికారత దేశాభివృద్ధికి కీలకం

### - గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు ఉపాధి







**కోయిలకొండ సూర్యన్యూస్:** మహిళలు ఆర్థికంగా స్వతంత్రులైతే, కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి చెందుతాయి. మహిళల ఆర్థిక సాధికారతకు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి సహకారంతో రైస్ స్వఛరేద సంస్థ కోయిలకొండ మండలంలోని మహిళల సాధికారత కొరకు ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ నేర్పించి మహిళల యొక్క ఆర్థిక అభివ ృద్ధికి తోడ్పడుతుంది. గతంలో 2023లో 30 మంది మహిళలు రైస్ స్వఛరేద సంస్థలో శిక్షణ పొం ది ఉచిత కుట్టు మిషన్‌ను నేర్చుకుని సొంతంగా రెడీమేడ్ షాపును నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఉన్న ప్రతి మహిళ సుమారుగా 15 నుంచి 30 వేల వరకు సొంతంగా సంపాదిస్తు న్నారు. ఈ సంవత్సరం అభంగపట్నంలో 30 మంది మహిళలు ఉచిత కుట్టు మిషన్ శిక్షణను నేర్చుకుంటున్నారు. ఈ సంవత్సరం అక్టోబర్ 7న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమంలో అభంగపట్నం గ్రామంలో 30 మంది మహిళలు కుట్టుమిషన్లు నేర్చుకుంటూ వారి ఉపాధిని మెరుగుపరుచుకుంటున్నారు. ప్రస్తుత కాలంలో ఉన్న ఆధునిక మహిళలు వ్యవసాయ పనులు రాక డిగ్రీల వరకు చదువుకొని ఇంటి దగ్గరే ఉంటున్నారు.వారికోసం వారు సొంతంగా తమ కాళ్లపై తాము నిలబడేందుకు కుట్టుమిషన్ శిక్షణను నేర్చుకుంటున్నారు .గతంలో నేర్చిన వారు సొంతంగా ఒక రెడీమేడ్ షాప్‌ను కుట్టు మిషన్ ను నడుపుకుంటున్నారు .ఇందులో మహిళలే సొంతంగా బట్టల షాపును నిర్వహించుకోవడం వారికి చాలా ఆనందంగా ఉంది

***అధ్యక్షులు అమరేందర్ గౌడ్***

***మహిళల ఆర్థిక సాధికారత దేశాన్ని అభివ ృద్ధి పథంలో నడిపిస్తుంది. ..***

యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వర్షాకాలంతో మా రైస్ స్వఛరేద సంస్థ గ్రామీణ ప్రాంతంలో 18 నుండి 30 సంవత్సరాల లోపు ఉన్న మహిళలు ఆర్థికంగా ఎదగాలని సంకల్పంతో ఉచిత కుట్టు మిషన్ నేర్పించడం ,బ్యూటీ బ్యూటిషన్ కోర్సులో కంప్యూటర్ కోర్సులపై శిక్షణ ఇస్తూ వారి కాళ్ళపై వాళు నిలబడేలా చేసేందుకు మా రైస్ సంస్థ తోడ్పడుతుంది.

***శిరీష కుట్టు మిషన్ నివాహకులు***

నా పెళ్లి ఏ సంవత్సరం అవుతుంది నేను ఇంట్లోనే ఉండేదాన్ని ఏ పని చేసేదాన్ని కాదు రైస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు నరేష్ రెడ్డి , అమరేందర్ మా గ్రామంలో కుట్టు మిషన్ నేర్పిస్తున్నారు అని తెలుపడంతో నేను మా తోటి మా గ్రామంలో ఉన్న ఫ్రెండ్స్ 30 మంది మూడు నెలపాటు శిక్షణ నేర్చుకున్నాం. ప్రస్తుతం మేం ఐదు మంది కలిసి శిరీష గ్రూప్ ఆఫ్ టైలరింగ్ షాపును కుట్టు మిషన్ ను నిర్వహిస్తున్నాం ఇక్కడ మా సంపాదన 15000 నుంచి 30000 వరకు నెలకు సంపాదిస్తున్నాం నేను ఇంతవరకు ఎవరికీ తెలిసేదాన్ని కాదు నాకు ఎవరు చుట్టుపక్కల వరకు తెలిసేవారు కాదు ఈ రైస్ సమస్య ద్వారా నా చుట్టుపక్కల వాళ్ళు అందరూ నాకు తెలిశారు నన్ను గుర్తించగలుగుతున్నారు .

***నాకు చాలా స్వతంత్రంగా బతుకుతున్నందుకు చాలా ఆనందంగా ఉంది.***

నేను స్వతంత్రంగా బతుకుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది 2023 లో రైస్ స్వఛరేద సంస్థ ద్వారా మా గ్రామంలో రవీందర్ రెడ్డి ఈ శిక్షణన ద్వారా నేను కుట్టు మిషన్ ను నేర్చుకున్నాను ప్రస్తుతం డ్రెస్సెస్ లేడీస్ కుర్తా బ్లౌసేస్ అన్ని రకాల వస్త్రాలను కుడుతున్నాను దీనివల్ల ఆర్థిక శ్రావలంబన కలిగింది . అదేవిధంగా నాకు ఇంటిలో మర్యాద పెరిగి ంది.నేను ఒక రూపాయి కూడా సంపాదిస్తా అని ఎప్పుడు అనుకోలేదు నాకు ఇప్పుడు చాలా సంతోషంగా ఉందని ఆమె తెలియజేశారు. శిక్షణ మాస్టర్ నరేష్ మాట్లాడుతూ, మోడీ మహిళలకు మూడు నెలల్లో కుట్టు మిషన్ల ద్వారా శిక్షణ ఇచ్చి వారికి ఉచితంగా కుట్టుమిషన్లు కూడా అందించడం జరుగుతుందని తెలియజేశారు. నేర్చుకున్న వారికి సర్టిఫికెట్ తో పాటు ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న మహిళల సద్వినిగం చేసుకోవాలని కోరారు.



●స్వఛరేద సంస్థ అధ్యక్షులు నరేష్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు స్వయంక ృషితో ఎదిగినప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుంది అని తెలియజేశారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మహిళలు అభివ ృద్ధి చెందాలని ఆయన కోరారు. మహిళా అభివ ృద్ధి సంక్షేమం కోసం రైస్ స్వఛరేద సంస్థ క ృషి చేస్తుందని తెలిపారు.

## నూతన సర్పంచ్ కంప్లీ లింగప్పకు సన్మానం




**కృష సూర్యన్యూస్:** ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని తంగిడిగి గ్రామ నూతన సర్పంచ్‌గా కంప్లీ లింగప్ప గెలుపొందిన సందరరేగా నారాయణపేట జిల్లా,మక్తల్ నియోజకవర్గం సమాచార హక్కు (రక్షణ)చట్టం 2005 సభ్యుల ఆధ్వర్యంలో శనివారం సర్పంచ్ లింగప్పను సన్మానించారు. శనివారం తంగి డిలో సమాచార హక్కు (రక్షణ)చట్టం 2005 ఆధ్వర్యంలో గౌరవ సన్మాన సభ ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామాల్లో ప్రాథ మిక సౌకర్యాలైన స్వఛమైన నీరు, విద్యుత్, విద్య, ఆరోగ్యం అందించడంతో పాటు, ఉపాధి అవకాశాలు పెంచాలన్నారు. అదేవిదంగా పారిశుధ్యం మెరుగుపరచాలి, పచ్చదనం, రవాణా వ్యవస్థలుఏర్పాటు చేసి గ్రామలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. 73వ రాజ్యాంగ సవరణఆర్టికల్ 243కె ప్రకారం సర్పంచ్లకు 29 విధులు బాధ్యతలు గురించి ఆర్టీఐ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ జి. నారాయణ అవగాహన కల్పించారు. గ్రామాన్ని అన్ని విధాల అభివ ృద్ధి దిశగా క ృషిచేసి ఉత్తమసర్పంచ్‌గా మన్ననలు పొందాలని సలహాలు, సూచనలు సూచిం చారు. మాజీసర్పంచ్ నింగన్న, ఉపసర్పంచ్ క్షిరాలింగప్ప ,మక్తల్ అధ్యక్షులు ఎం. శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు కిష్టయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎం. శంకర్ లింగం, మగనూరు ఆర్టీఐ అధ్యక్షులు బలరామ్, బుక్క మౌలాలి, ఆర్టీఐ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### - కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జి సరిత తిరుపతయ్య



**మల్దకల్ సూర్య న్యూస్:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అప్పుడే విద్యార్థుల భవిష్యత్ బాగుంటుందని కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి సరిత తిరుపతయ్య అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందరరేగా మల్దకల్ మండల్ ప్రీమియర్ లీగ్– 2 గ్రామ యూత్ ఆధ్వర్యంలో (%వీపీూ%) క్రికెట్ టౌర్నమెంట్ ప్రారంభోత్సవనికి ముఖ్యఅతిదిగా సరిత తిరుపతయ్య పాల్గొన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు... యువత చదువుతోపాటు క్రీడా రంగంలో కూడా నైపుణ్యతలు కలిగి ఉండాలి క్రీడల వల్ల మనకు శారీరకంగా మానసికంగా లభిస్తుంది. క్రీడల వల్ల మనకు జ్ఞాపకశక్తి పెరుగుతుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేయడం జరిగింది. విద్యతో పాటు క్రీడా రంగాల్లో కూడా నైపుణ్యత కలిగి ఉండాలి. క్రికెట్ లో గ్రామీణ ప్రాంతాల్లో నుండి క్రీడాకారులు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎంపిక కావాలి అని ఆకాంక్షించారు. క్రీడాకారులు గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలి. గెలిచిన ఓడిన నిరుత్సాహ పడకూడదు. ఓటమి విజయానికి నాంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చిట్టెమ్మ, రామక ృష?, బి.వెంకటేష్, వినోద్, నాయకులు రామచంద్రారెడ్డి, గోపాల్,అల్వాల రాజశేఖర్ రెడ్డి,సికిన మల్దకల్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏడు అంశాలపై వైజ్ఞానిక ప్రదర్శన -

### -సాంకేతిక ప్రగతి పై ప్రదర్శనలు -కొత్త ఆవిష్కరణలకు వేదిక -

### డిఇఓ ప్రవీణ్ కుమార్

**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో అభివ ృద్ధి చెందిన స్వయం సమ ృద్ధి భారతదేశ కొరకు సాంకేతిక రంగాలైన సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ గణితం అంశాలపై ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్టు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ ,సైన్స్ అధికారి షంషీర్ అహ్మద్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు .జనవరి 5న జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ పల్లి లో ఉన్న ఫాతిమా విద్యాలయంలో ఇన్స్పైర్, బాల్ వైజ్ఞానిక ప్రదర్శిని 2025-26 జరుగుతుందని వారు తెలిపారు. ప్రధాన అంశంతో పాటు ఏడు ఉపఅంశాలపై ప్రదర్శనలు ఉంటాయని డీఈవో తెలిపారు. సుస్థిర వ్యవసాయం వ్యర్థ పదార్థాల నిర్వహణ ప్రత్యామ్నాయ ప్లాస్టిక్ హరిత శక్తి అభివ ృద్ధి చెందుతున్న సాంకేతికతలు వినోదపరితమైన గణిత నమూనాలు ఆరోగ్యం పరిశుభ్రత నీటి సంరక్షణ నిర్వహణ వంటి అంశాలపై ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ ప్రయోగాలను ప్రదర్శిస్తారని డీఈఓ డిఎస్ఓ తెలిపారు. ప్రభుత్వ యాజమాన్యం లోని అన్ని పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలు ఈ ప్రదర్శనలో తమ ప్రదర్శనలు ఉంచవచ్చని తెలిపారు. డైట్ కళాశాల విద్యార్థులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు టీచర్స్ ఎగ్జిబిట్స్ కింద తమ ప్రదర్శనలు ఉంచవచ్చని ప్రతి పాఠశాల నుంచి కనీసం రెండుకు తగ్గకుండా ప్రదర్శనలో ఉంచాలని సూచించారు. జనవరి 7 ,8 ,9,తేదీలలో కామారెడ్డి లో రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఉంటుందని జిల్లా స్థాయిలో ఎంపికైన ప్రదర్శనలు రాష్ట్రస్థాయికి పంపించబడతాయని జిల్లా సైన్స్ అధికారి తెలిపారు. ఒకే రోజు ప్రదర్శన ఎంపిక ఉంటుందని నిరీ?త సమయానికి ఉపాధ్యాయులు వైజ్ఞానిక ప్రదర్శనకి రావాలని డిఎస్ఓ తెలిపారు.

## ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవి తహసీల్దార్ శ్రీనివాసులు

### హక్కుల సాధనకు పిఆర్టియు నిరంతర పోరాటం. అధ్యక్షులు శివుడు, ప్రధాన కార్యదర్శి పరమేశ్వర్



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండలంలో పిఆర్‌టియుటిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం. విద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవి. ప్రభుత్వ విధానాలను క్షేత్రస్థాయిలో విజయవంతం చేయడంలో ఉపాధ్యాయుల సహకారం మరువలేనిది అని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యథాశక్తి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పిఆర్టియు మండల అధ్యక్షులు శివుడు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం, గౌరవం కోసం పిఆర్టియు ఎప్పుడూ ముందుంటుంది. సమస్యలు ఎంతటి అయినా ఐక్యంగా పోరాడుతూ సాధించుకుంటాం అని స్పష్టం చేశారు.ప్రధాన కార్యదర్శి పరమేశ్వర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల వ ృత్తి పరిరక్షణే మా ప్రధాన లక్ష్యం. హక్కుల సాధన కోసం నిరంతరం ఉద్యమిస్తాం. ఉపాధ్యాయులంతా సంఘ బలోపేతానికి తోడ్పడాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయుల్లో నూతనోత్సాహాన్ని నింపిందని, సంఘ ఐక్యత మరింత బలపడిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు వెలోర్ అసోసియేషన్ బోర్డు ఏర్పాటు హర్షనీయం.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** మలిదశ ఉద్యమకారులకు హెల్పర్ అసోసియేషన్ బోర్డు ఏర్పాటు చేయడం హర్షనీయం జేఏసీ మీడియా ఇన్ఛార్జ్ మహబూబ్ అలీ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు తెలంగాణ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తీర్మానం ప్రవేశపెట్టి ఒక ప్రకటన విడుదల చేయడం జరిగిందని, తెలంగాణ మలిదశ పోరాట ఉద్యమకారులకు వెలోరే అసోసియేషన్ బోర్డు ఏర్పాటు చేస్తున్నాం అని మలిదశ ఉద్యమకారులను ఆదుకుంటాం అని ఇంటి స్థలాలు, పింఛన్ విషయంలో చర్చ జరుగుతుందని చెప్పడం హర్షనీయం అని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు సహచర మంత్రివర్గానికి, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీక ృష?, కూడా పదేపదే ఉద్యమకారులను ఆదుకుంటామని చెప్పడం కూడా జరిగిందని, వారందరికీ అచ్చంపేట తెలంగాణ జేఏసీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. గత పది సంవత్సరాలు కేసీఆర్ ప్రభుత్వంలో అణగదొక్కారని, గుర్తింపు రాలేదు, కాబట్టి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించినందుకు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని క ృతజ్ఞతలు తెలిపారు.

## మిరప పంట రసం పీల్చే పురుగుల నివారణకు యాజమాన్య పద్ధతులు



**ఇటిక్యాల సూర్యన్యూస్:** మిరప పంట రసం పీల్చు పురుగుల నియంత్రణకు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్ బాషా శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలో మిరప పంటలో రసం పీల్చు పురుగుల ఉధ ృతి పెరిగి ఆకులు ముడుచుకోవడం, పంట ఎదుగుదల తగ్గడం మరియు జెమినీ వైరస్ వ్యాప్తి సమస్యలతో రైతులు అప్రమత్తంగా ఉండి సమగ్ర యాజమాన్య పద్ధతులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.రైతులు మిరప పొలాల చుట్టూ 2%--%3 వరుసలుగా జొన్న, మొక్కజొన్న లేదా సజ్జను రక్షణ పంటగా వేసుకోవడం ద్వారా పురుగుల దాడిని తగ్గించవచ్చని తెలిపారు.గట్ల మీద వైరస్ క్రిములకు ఆశ్రయంగా ఉండే కలుపు మొక్కలను పూర్తిగా తొలగించి పొలాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు.వైరస్ సోకిన మొక్కలను గుర్తించిన వెంటనే పీకి నాశనం చేయడం వల్ల వ్యాధి వ్యాప్తి నియంత్రించవచ్చని పేర్కొన్నారు.తామర పురుగులు నీలి రంగుకు, తెల్లదోమలు పసుపు రంగుకు ఎక్కువగా ఆకర్షితమవుతాయని తెలిపారు. అందువల్ల రైతులు ఎకరం పొలానికి తగిన సంఖ్యలో నీలి మరియు పసుపు రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పురుగుల నియంత్రణకు వేపనూనెను సూచించిన మోతాదులో నీటిలో కలిపి పిచికారి చేయాలని, అదే సమయంలో సింథటిక్ పైరిత్రాయిడ్ మందులను తరచుగా వాడకూడదని తెలిపారు. పురుగుల నివారణకు ఫిప్రోనీల్ 80% %ఔ+% 0.20 గ్రా లేదా అసిటామిప్రిడ్ 20% %ఖ్రా% 0.20 గ్రా లేదా ఇమిడాక్లోప్రిడ్ 40% ం ఫిప్రోనీల్ 40% %ఔ+% 0.20 గ్రా లేదా సయంత్రానిలిప్రోల్ 10.26 %ాణ%1.20 గ్రా లేదా స్పినోటోరమ్ 1 మి.లీ లేదా స్పినోసాడ్ 0.25 మి.లీ లీటరు నీటికి కలిపి 7%--%10 రోజుల వ్యవధిలో మందులను మార్చి ఆకుల అడుగు భాగం పూర్తిగా తడిచే విధంగా పిచికారీ చేయాలని సూచించారు. పిచికారి చేసే సమయంలో ఆకుల అడుగు భాగం పూర్తిగా తడిచేలా చేయడంతో పాటు,మందు కొంత భాగం నేలపై పడేలా పిచికారి చేయడం వల్ల నేలపై ఉన్న పురుగుల గుడ్లు,లార్వాలు కూడా నశిస్తాయని తెలిపారు. మిరప పంటలో క్రింది ముడత నల్లీ ఆకుల అడుగు భాగం నుండి రసం పీల్చడం వల్ల ఏర్పడుతుందని,నల్లీ ఆశించిన ఆకులు తిరిగేసిన పడవ ఆకారంలో కనిపిస్తాయని తెలిపారు.ఈ సమస్య నివారణకు స్పైరోమెసిఫెన్ 1 మి.లీ.లేదా ప్రొపెర్గిట్ 2.50 మి.లీ. లేదా ఫెనాజూక్విన్ 2 మి.లీ నీటికి కలిపి ఆకుల అడుగు భాగం పూర్తిగా తడిచే విధంగా పిచికారీ చేయాలని సూచించారు.మిరప పంటలో పై ముడతతో పాటు క్రింది ముడత కూడా గమనించిన సందరాల్లో ఫెనోఫ్రోపాత్రిన్ 1.50 మి.లీ.లేదా డైఫెంతురాన్ 1.5 గ్రా.లేదా క్లోరోఫెన్ ఫైర్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు.మిరప పంటలో ఆకులపై మచ్చలు లేదా కాయకుళ్లు కనిపించిన వెంటనే రైతులు ఆలస్యం చేయకుండా ప్రొపికోనజోల్ 1 మి.లీ., అజాక్సీస్ట్రోబిన్ 1 గ్రా. లేదా థయోఫినేట్ మిథైల్ 1 మి.లీ.లీటరు నీటికి కలిపి ఆకులు తడవగా పిచికారీ చేయడం ద్వారా వ్యాధులను సమర్థవంతంగా నియంత్రించవచ్చని తెలిపారు. రైతులు పై సూచనలను పాటిస్తూ మిరప పంటను పురుగులు, వ్యాధుల నుండి కాపాడుకోవచ్చని తెలిపారు.

## పేద వ్యక్తికి న్యాయం, గౌరవం, పథకాలు సమానంగా అందాలి

### -పేదరికం కారణంగా ఎవరూ న్యాయానికి దూరం కావొద్దు : డిఫెన్సె కౌన్సెల్



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం నారాయణపేటలోని బి.సి. కాలనీలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్ గారు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సిల్ వారు పేద మరియు బలహీన వర్గాల ప్రజలకు న్యాయ సహాయం మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల యొక్క ప్రయోజనాలను అందించడానికి ఉద్దేశించిన నల్సాపేదరిక నిర్మూలన పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత రాజ్యాంగం ప్రకారం, పేదరికం కారణంగా ఎవరూ న్యాయానికి దూరం కాకూడదు. పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేయడం మరియు వారు ఆ పథకాలను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించడం. పథకాలకు దరఖాస్తు చేసుకోవడంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడానికి ఉచిత న్యాయ సహాయాన్ని అందించడం. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడటం మరియు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చేయడం. పేదరికాన్ని అనుభవిస్తున్న మరియు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు మరియు ప్రాథమిక హక్కులు అందుబాటులోకి తీసుకురావడం. సమాజంలోని బలహీన వర్గాల ప్రజలు వివిధ కారణాల వల్ల తమకు రావాల్సిన ప్రభుత్వ సాయాన్ని అందుకోలేకపోతున్నారు. ఈ అంతరాన్ని తగ్గించడంలో న్యాయ సేవా సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయి అని తెలిపారు. ప్రతి పేద వ్యక్తికి న్యాయం, గౌరవం మరియు సంక్షేమ పథకాల యొక్క పూర్తి ప్రయోజనాలు అందేలా చూడటం సామాజిక బాధ్యత. అలాగే 15100 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయము పొందావొచ్చు. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (పోక్సో చట్టం) సామాజిక రక్షణ బాల కార్మికుల నుంచి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ వ్యవస్థలు పలు చట్టాల వాటిపై అవగాహన కల్పించారు. చెట్లను నాటడం, నీటి వనరులను శుభ్రం చేయడం, ప్లాస్టిక్ నిషేధం మరియు వ్యర్థాల నిర్వహణపై సహజ వనరులను వ ృధా చేయకుండా, భవిష్యత్ తరాలకు అందించలి. పర్యావరణ చట్టాలపై అవగాహన ఉన్న సమాజం మాత్రమే ప్రక ృతిని సమర్థవంతంగా రక్షించగలదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ ,అంగన్వాడీ టీచర్లు, ఆషా కార్యకర్తలు పర లీగల్ వాలంటీర్లు మరియు గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ జిల్లాలో సమగ్ర ఓటర్ జాబితా రూపకల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

### జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్







**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** జిల్లాల్లో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాదు నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కానారేన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు, ఈ. ఆర్. ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక ద ృష్టి సారించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ద ృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ రోజుకి 10 వేల చొప్పున చేస్తూ నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వ ృద్ధి నమోదు కావాలని, మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్/స్మాల్ ఫోటోగ్రాఫ్/ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలని, ఫారం 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని, ఈ ప్రక్రియ జనవరి చివరిలోగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆర్డీవోలు, తాహసిల్దారులతో సమావేశం నిర్వహించి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ పనులు నిరీ?త గడువులో పూర్తి చేయాలని తహసీల్దార్లను కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (%ా×=%) కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని మూడు నియోజకవర్గాల పురోగతిని గణాంకాల ఆధారంగా కలెక్టర్ సమీక్షించారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఎంట్రీలు, సమానమైన వివరాలు, బ్లర్ ఫోటోలు వంటి లోపాలను సరిదిద్దడంపై ప్రత్యేక ద ృష్టి సారించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలో స్వీకరించిన దరఖాస్తులు, ఎంట్రీలు, సవరణలు, తొలగింపులు మరియు నవీకరణల వివరాలను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా నమోదు చేయాలని, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కానారేన్స్ ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్, ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డాకుల నుంచి శబరిమలకు సైకిల్ యాత్ర

**అడ్డాకుల, సూర్య న్యూస్:** అయ్యప్ప మాలధారణ ధరించిన ఇద్దరు భక్తులు శబరిమలకు సైకిల్ యాత్ర చేపట్టారు. వారిని సన్మానించి, సైకిల్ యాత్రను అడ్డాకుల మండల మాజీ జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రారంభించారు.అడ్డాకుల మండల కేంద్రంలోని శ్రీ శివాంజనేయ షిరిడి సాయి దేవాలయంలో వీరి యాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోషతో సైకిల్ యాత్రతో శబరిమలకు బయలుదేరుతున్న పవన్ గురుస్వామి, శివకుమార్ లను వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో పాటు అయ్యప్ప స్వాములు కొంత దూరం వారితో యాత్రలో పాల్గొని సాగనంపారు. కార్యక్రమంలో మద్దూరి జితేందర్ రెడ్డి, బి.తిరుపతి రెడ్డి, ఖాజా గోరి, దేవేందర్ రెడ్డి, మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, భీమ్ రెడ్డి , ఎలుసరి బాలరాజు, బొడ్డు రమేష్, మహేష్ యాదవ్, వార్డ్ మెంబర్ శ్రీనివాసులు, వెంకటేష్ యాదవ్ స్వామి, అయ్యప్ప, శివ స్వాములు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

### పదవి విరమణ పొందిన గిద్దె బాలమ్మ లక్ష్మయ్య ఉపాధ్యాయ బృందం



**అచ్చంపేట సూర్య న్యూస్ :** సావిత్రి భాయి పూలే జయంతి శనివారం రోజున పదవి విరమణ పొందినటువంటి గిద్దె బాలమ్మ లక్ష్మయ్య నడింపల్లి పాఠశాలలో స్వీపర్‌గా గత 30 సంవత్సరాలుగా సేవలు అందించి శనివారం పదవి విరమణ పొందింది.ఈ కార్యక్రమానికి అతిథులుగా హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అర్జునయ్య ,ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సామ్య నాయక్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు , గ్రామ సర్పంచ్ గోపి పద్మ మరియు డిప్యూటీ సర్పంచ్ కాశీం మరియు వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొని వారు చేసిన సేవలను స్మరిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచ్ తనయుడు





**ఇటిక్యాల సూర్య న్యూస్:** జోగులంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల పరిధిలోని వేముల గ్రామం లో శనివారం నాడు క్రిస్మస్ నూతన సంవత్సర సందర్భంగా జై భీమ్ యూత్ నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో మొదటి బహుమతి గెలుపొందిన వారికి వేముల గ్రామ సర్పంచ్ డి రాజు 40.000 వారికి బహుమతిగా ఇచ్చారు ఫైనల్ లో విజేతగా నిలిచిన జట్టుకు 40000 ను సర్పంచ్ తనయుడు డి నరేందర్ వారి చేతుల మీదిగా బహుమతులు అందజేశారు జై భీమ్ యూత్ వారు టోర్నమెంట్ కు సహకరించిన నరేందర్ కి వారు శాలువాతో సన్మానం చేశారు.

## సర్పంచుకు సన్మానం







**ఇటిక్యాల సూర్య న్యూస్ :** అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం ఉదండా పురం గ్రామంలో నూతన సర్పంచ్ మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయ్ పూలే జయంతి వేడుకలలో బిజ్వారం ఎన్ . తిరుమలేష్ పాల్గొని సావిత్రి బాయ్ పూలే గారి జీవిత చరిత్ర పై పాఠరూపం లో తెలియజేసి సావిత్రిబాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా అర్పించారు.అనంతరం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మహేష్ ను శాలువాతో సన్మానించి గౌతమ బుద్ధుని ప్రతిమను జ్ఞాపకార్థంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పోగుల రాజేష్ మాదిగ,వార్డ్ మెంబర్ తిమ్మన్న పాల్గొన్నారు.

## మిక్స్‌బాక్సింగ్ రంగంలో విజం సాధించిన విజేతలను అభినందించిన కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట షావోలి ఉషూ కుంగ్‌ఫూ అకాడమీ అధ్వర్యంలో చీఫ్ ఇన్స్ట్రక్టర్ నానాక్రామ్ గైడెన్స్ లో శిక్షణ పొందిన ఉట్కూరు మండలం లక్ష్మీ పల్లి చెందిన యు శ్రీరామ్ పట్టణం లోని బహార్పేట్ కి చెందిన కుమారి స్వాతి అదేవిధంగా ధన్వాడ మండలం మడిగెల మూల తాండకు చెందిన సంతోష్ లకు వరుసగా స్వర? పథకం వెండి పతకాలు సాధించినందుకు అకాడమీ గౌరవాధ్యక్షులు కేంద్ర ప్రభుత్వ రఘువీర్ యాదవ్ తన కార్యాలయంలో శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ దేశంలోనే అత్యంత చిన్న వయసులో గురుకుల పాఠశాలలో చదివి ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి రికార్డు స ృష్టించిన తెలంగాణ విద్యార్థిని కుమారి మలావత్ పూర? మాదిరిగా మీరు కూడా మీ రంగంలో బాక్సింగ్ రంగంలో నెంబర్ 25 నుండి 28 వరకు మహారాష్ట్ర లో జరిగిన జాతీయ మిక్సింగ్ బాక్సింగ్ పోటీలలో జాతీయ అవార్డులు పొంది అంతర్జాతీయ పోటీలకు ఎన్నుకోబడినందుకు గాను అభినందిస్తూ పూర? మాదిరిగా మీ జీవితాలను మరిన్ని ఎన్నో ఎత్తైన శిఖరాలను అందుకోవాలని మనసారా ఆశిస్తున్నాను తెలిపినారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు సామల అజయ్ కుమార్ నారాయణపేట షి టీమ్ ఇంచార్జ్ బాల్రాజ్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ నానక్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సెలవుల్లో అప్రమత్తంగా ఉండాలి. సీనియర్ ఎస్పీ జానకి



**పాలమూరు సూర్య న్యూస్ :** సంక్రాంతి సెలవుల వేళ దొంగతనాలు జరగకుండా ప్రజల ప్రమత్తంగా ఉండాలని ఎస్పీ డి జానకి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెలవుల సందర్భంగా ప్రజలు తమ ఇళ్లకు తాళాలు వేసి గ్రామాలకు గ్రామాలకు వెళ్లే సందర్భంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుందని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తలుపులు బలమైన తాళాలతో మూసివేయాలని , విలువైన నగలు నగదు పత్రాలను బ్యాంకు లాకర్లో భద్రపరచుకోవాలని, రాత్రివేళ లైట్లు వెలిగేలా చూడాలని, ఇంటిముందు పత్రికలు పార్సిల్ జమ కాకుండా చూసుకోవాలని, సీసీ కెమెరాలు అలారం సిస్టమ్స్ ఏర్పాటు చేసి, పురుగు వారితో సమన్వయం కలిగి నిఘా ఉంచుకునేలా చూసుకోవాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్తు నైట్ పెట్రోలింగ్ నిర్వహిస్తుందని ఏదైనా అనుమానం సమాచారం ఉంటే వెంటనే డైలీ 100,112 లేదా 8712659360 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ప్రకటనలో పేర్కొన్నారు.

### స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలితరం మహిళ



**కృష్ణ? సూర్య న్యూస్ :** స్త్రీల విద్యాభివృద్ధికి,వారి హక్కుల కోసం కృషి చేసిన తొలితరం మహిళ ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అన్ని సర్పంచ్ వెంకటేష్,మాజీ సర్పంచ్ జయలక్ష్మి తిప్పయ్య, శ్రీనివాసులు అన్నారు. శనివారం మండలంలోని ఖాన్ దొడ్డి ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే 195 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లల చదువు నిరంతరం పోరాడిన మహిళా చైతన్య మూర్తి పూలే అన్నారు. సమాజంలో అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి మహిళాల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేశారన్ని, సావిత్రిబాయి పూలే తొలి ఉపాధ్యాయురాలు అణగారిన వర్గాలకు చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా అంగన్వాడి టీచర్, చైర్పన్, ఆయా ,స్వీపర్ వంట సిబ్బందికి పాఠశాల తరపున శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు మోహన్, ఉపాధ్యాయు బృందం,ఉప సర్పంచ్ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి శివరాజ్ , విద్యార్థులు ,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి చేయూత..



**కోస్గి సూర్య న్యూస్:** కోస్గి మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు సంపల్లిలో శుక్రవారం నాడు ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలో గ్రామానికి చెందిన కథల మొగలయ్య ఇల్లు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధం అయినా విషయం తెలిసిందే.సంఘటన విషయాన్ని తెలుసుకున్న కోస్గి తహసీల్దార్ బక్క శ్రీనివాసులు సిబ్బందితో ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.తహసీల్దార్ కార్యాలయం తరుపున రూ: 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయ సిబ్బందితో బాధితుడు ఇంటికి వెళ్లి 5వేల రూపాయలు ఆర్థిక సాయం తోపాటు క్వింటాల్ బియ్యం, వంట సామాగ్రి, నిత్యవసరాల సరుకులు బాధితులకు అందజేశారు. అదేవిధంగా గ్రామస్తులు అందరూ తమ వంతుగా గ్రామంలో 30 వేల రూపాయలు సేకరించి బాధితునికి అందజేశారు. కోస్గి మున్సిపల్ మాజీ చైర్మన్ కోడిగంటి హరి బాధిత కుటుంబానికి 5 వేలు, సంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీకాంతరెడ్డి భార్య లక్ష్మమ్మ 5 వేలు,సంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కిసాన్ అధ్యక్షులు కొత్తూర్ మోహన్ రెడ్డి 5 వేల రూపాయలు, నిత్యవసర సరుకులు అందించారు.అనంతరం తహసీల్దార్ బక్క శ్రీనివాసులు మాట్లాడుతూ తమ సిబ్బంది సహకారంతో స్వఛ్ఛందంగా మానవత దృక్పథంతో తోచిన సాయం అందించామన్నారు. అదేవిధంగా ఈ ప్రమాదానికి సంబంధించి ప్రభుత్వానికి పూర్తిగా నివేదిక కలెక్టర్ కార్యాలయం కు పంపించామని ప్రభుత్వం నుంచి త్వరలో సహాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అగ్ని ప్రమాదంలో పూర్తిగా సర్వం కోల్పోయిన మొగలయ్య కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు నివేదిక కూడా పంపామన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ సుభాష్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ కరుణాకర్, సీనియర్ అసిస్టెంట్ భీమమ్మ, జూనియర్ అసిస్టెంట్ జరినా, ఏ ఎస్ ఓ శ్రీనివాస్, శివ, చైతన్య నారాయణపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయకుమార్, కోస్గి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘువరన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడిగంటి హరి, బెజ్జు రాములు , అన్న కిష్టప్ప, నాగులపల్లి నరేందర్, కొత్తూరు మోహన్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్త కుటుంబానికి అండ







**కోడేరు, సూర్యన్యూస్ :**మండల పరిధిలోని నర్సాయిపల్లి గ్రామానికి చెందిన తాళ్ళ రామస్వామి అనారోగ్యంతో మ ృతి చెందారు. నర్సాయిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త తాళ్ళ సురేష్ కి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్ రెడ్డి 5000, తాలూకా బిఆర్ఎస్ పార్టీ నాయకులు రంగాపురం శివారెడ్డి గారు 5000 మరియు నర్సాయిపల్లి సర్పంచ్ ఖాజా బేగం అన్వర్, సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ జంబుల బుచ్చా రెడ్డి, మాజీ సర్పంచ్ సత్యం యాదవ్, శివారెడ్డి యువసేన అధ్యక్షులు అంజి బిఆర్ఎస్ పార్టీ నాయకులచే పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యకర్త తాళ్ళ సురేష్ కు ఎల్లవేళ లా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి , వార్డ్ మెంబర్ చిట్టకొండ ఆంజనేయులు , మాజీ డైరెక్టర్ గండు అర్జునయ్య, నరహరి గౌడ్, వార్డ్ మెంబర్ శ్రావణి పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల తరలిన అయ్యప్ప స్వాములు



**మక్తల్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఉప్పర్ పల్లి గ్రామానికి చెందిన పది మంది పైగాఅయ్యప్ప స్వాములు శనివారం శబరిమల బయలుదేరారు. గ్రామంలోని అయ్యప్ప స్వామి సన్నిధానంలో ఇరుముడి ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా దీక్ష సమయంలో నిత్య అన్నదానంకు సహకరించిన సర్పంచ్ రవితేజతో పాటు ఇతరులను శాలువా కప్పి సత్కరించారు. శబరిమల తరలిన వారిలో మాసన్పోళ్ల శ్రీధర్ గురుస్వామి. అంజి గురు స్వామి, రాము గురు స్వామి. వెంకటేష్, అజయ్ ,మురారి, రాజు, అరవింద్, బిట్టు, శివ, గణేష్, మహేష్ స్వాములు, విద్యా సాగర్ తదితరులు ఉన్నారు.

# మిరాసిపల్లి జడ్పీహెచ్ఎస్ లోఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**కొత్తకోట రూరల్ సూర్య:** కొత్తకోట మండలం మిరాసిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి ముందుగా పూజ నిర్వహించి ,నివాళి అర్పించడం జరిగింది. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలను ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు సత్యనారాయణ, విషు?వర్ధన్ రెడ్డి, సురేష్, రాజిరెడ్డి, నిర్మలాదేవి, శ్వేత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. సమాజంలో నెలకొని ఉన్న అసమాన తలను తొలగించి బాలికా విద్యను ప్రోత్సహించి మహిళల పక్షాన అండగా నిలబడి తాను ముందుగా చదువు నేర్చుకుని సమాజం నుంచి ఎన్ని చీదరింపులు ఎదురైనా, వాటన్నిటిని ఎదుర్కొని మంచి వైపు నిలబడి చరిత్రనే తిరగరాసిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడడం జరిగింది. ఇదే కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలితరం మహిళా సావిత్రిభాయి పూలే

### కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు

### మాట్లాడిన జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు



**మదనాపురం సూర్య:** మదనాపురం మండల కేంద్రంలోని గ్రంథాలయం ఆవరణలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో శనివారం నాడు తహశీల్దార్ జేకే మోహన్, ఎంపీడీవో ప్రసన్న కుమారి,ఆయా శాఖల అధికారులతో కలిసి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ...స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు కృషి చేసిన సావిత్రిబాయి పూలే ఆమె భర్తతో కలిసి బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించారన్నారు. పాఠశాలను ఏర్పాటు చేసిన సావిత్రి బాయిపై కొందరూ వేదింపులకు,భౌతిక దాడులకు, బురద చల్లడం,రాళ్ళు విసరడం లాంటివి పూనుకున్నారన్నారు. పట్టు విడవకుండా స్త్రీల విద్యకు కృషి చేస్తూ ముందుకు సాగిన సావిత్రి బాయికి తక్కువ కాలంలోనే సహకారం, గుర్తింపు లభించాయన్నారు. స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప రచయిత్రి సావిత్రిబాయి పూలే సేవలను మరవకుండా ఆమె ఆశయాల కోసం కలిసి కట్టుగా ముందుకు సాగుదామన్నారు. కార్యక్రమంలో కేవిపిఎస్ నాయకులు చెన్నయ్య,వెంకటేష్, మొగిలి, ఆయా శాఖల అధికారులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

# మహిళా హక్కుల పోరాటానికి మార్గదర్శి సావిత్రిబాయి పూలే





**గోపాలపేట సూర్య :** మహిళ హక్కుల పోరాటానికి మార్గదర్శి మహిళల ఆర్థిక స్వాతంత్రానికి కుల వివక్షతకు కృషిచేసిన మహానీయురాలు సావిత్రిబాయి పూలే అని సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ అన్నారు శనివారం మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి జయంతి వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆమె పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో విద్యను అభ్యసించి ఉపాధ్యాయురాలుగా సేవలందించారని కొనియాడారు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా మహిళల విద్య కోసం కృషి చేస్తు ఎన్నో పాఠశాలలు సామాజిక సేవలు చేశారని వివరించారు అనంతరం పాఠశాలలో నిర్వహించిన క్రీడల పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ కర్రోళ్ల స్వప్నను సన్మానించారు ఈ కార్యక్రమంలో డి ఈ ఓ అబ్దుల్ ఘని ఏ యం ఓ మహానంది సెక్టోరియల్ అధికారి శేఖర్ సీఎంవో ప్రతాపరెడ్డి ఎంఈఓ చంద్రశేఖర్ హెచ్ఎం రంగస్వామి ఫిజికల్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# సామాజిక విప్లవకారిణి సావిత్రీబాయి పూలే

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి. రాజు




**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** జిల్లా కేంద్రం లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక పాత డీ ఈ ఓ ఆఫీసు ప్రాంగణం లోని సావిత్రి భాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి అలంకరించారు. 195వ జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్ ,నాయకులు మహేష్ ,శ్రీను ,దినకర్ ,రవీంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి జయంతి-వీసీ ఆచార్య జి ఎన్ శ్రీనివాస్



**మహబూబ్ నగర్ పియూ సూర్య న్యూస్ :** శనివారం పాలమూరు యూనివర్సిటీలో బీసీ సెల్ ఆధ్వర్యంలో లైబ్రరీ యందు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉపకులపతి ఆచార్య జీవన్ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు మాట్లాడుతూ విద్యే సమానత్వానికి మార్గం అని, విద్యే సామాజిక న్యాయానికి ఆయుధం అని, ఈ సందర్భంగా, ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, మన విద్యాసంస్థల ద్వారా సమానత్వం, మానవత్వం, సామాజిక బాధ్యతలను మరింత బలంగా ముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో బిసి సెల్ డైరెక్టర్ డాక్టర్ కే ప్రవీణ ,అకాడమీ ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ చంద్ర కిరణ్ ,ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కాంత్ ,డాక్టర్ కరా?కర్ రెడ్డి వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుక



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ,పీజీ మహిళా కళాశాలలో శనివారం మహిళా సాధికారత విభాగం,సాంస్కృతిక విభాగం సంయుక్త ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతోత్సవాలో భాగంగా సెమినార్ హాల్ వేదికగా సావిత్రి భాయ్ పూలే చిత్రపటానికి వైస్ ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ పూలమాల తోఅలంకరించి ఉత్సవాల ప్రారంభించారు. విద్యార్థులు సావిత్రిబాయి పూలే జీవితాన్ని గురించి ఉపన్యసించారు. మహిళ విద్య యొక్క ప్రాధాన్యం , మూఢనమ్మకాలు ,బాల్యవివాహాలు ,అస్పృశ్యత నివారణ,వితంతు వివాహం మరియు సత్య శోధక్సమాజ స్థాపన వీటన్నిటి గురించి విద్యార్థులు మరియు అధ్యాపకులు కోఆర్డినేటర్ మధుసూదన్ శర్మ , తెలుగు విభాగాధిపతి ,సాంస్కృతిక విభాగ సమన్వయకర్త డాక్టర్ లక్ష్మీనరసింహారావు .ఫిజిక్స్ విభాగాధిపతి హరిబాబు, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ వాసంతి కోఆర్డినేటర్ ,డా శ్రీదేవి ,అకడమిక్ కో ఆర్డినేటర్ డా అనిత మరియు ఇతర అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# సావిత్రి భాయి గొప్ప సంఘ సంస్కర్త



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని బీసీ స్టడీ సర్కిల్ లోని సావిత్రిబాయి పూలే 195 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ మేధావుల సంఘం అధ్యక్షులు జి పాండురంగం మాట్లాడుతూ ,సావిత్రిబాయి పూలే ఈరోజు ఈ దేశానికి మొట్టమొదటి పంతులమ్మ ఆమె ఎన్నో కష్టాలకు నష్టాలకు భరించి ముందుకు సాగిన దిశాలి అని వారు కొనియాడారు. .ఈ కార్యక్రమంలో బీసీ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ ప్రభాకర్ ,లక్ష్మి ,విజయలక్ష్మి కి సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ మేధావి సంఘం ఉపాధ్యక్షులు భాస్కరయ్య ,మల్లికార్జున్ ,ప్రవీణ్ ,రామచందర్ ,వైష?వి ,మమత ,జయంత ,శేఖర్ యాదవ్ ,కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్త్రీ అక్షర జ్యోతి మహిళ దిక్సూచి



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా శనివారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపకురాలను ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా కళాశాల కరస్పొండెంట్ విజేత వెంకట్ రెడ్డి మాట్లాడారు .ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ జ్యోతి నందన్ రెడ్డి ,ఐఐటి నీట్ అకాడమీ ఇన్చార్జ్ పావని రెడ్డి ,యాజమాన్య సభ్యులు రాఘవేంద్రరావు, నాగేందర్, సతీష్ రెడ్డి మరియఅధ్యాపకులులు నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయంలో ఘనంగా సావిత్రిబాయి పూలే వేడుకలు



**పాలమూరు సూర్య న్యూస్:** విద్యుత్ శాఖ ఎస్ ఈ కార్యాలయంలో ఎస్ ఈ భీమా నాయక్ ఆధ్వర్యంలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉద్యోగులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేకు కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎస్ ఏ ఓ వెంకటేష్ డి మోహన్ కృష? రాజప్ప వేణుగోపాల్ రెడ్డి ఏవో గంగాధర్, ఎస్సే, ఏ ఈ,జె ఏ ఓ, జే ఏ,ఓ ఎస్ ఓ లు అనసూయమ్మ, శ్వేత,సార్థ, చంద్రిక,చంద్రకళ,శివ లీల, శ్యామలమ్మ,లక్ష్మమ్మ, మునీశ్వరమ్మ, అనురాధ,లత, సుజాత, సంయుక్త,రోజా, మహిళా ఉద్యోగులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**పెద్దకొత్తపల్లి సూర్యన్యూస్:** మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో మహనీయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘం మండల అధ్యక్షుడు గడ్డి కోపుల ఎల్లయ్య, చెన్నపురవపల్లి సర్పంచ్ చెంది వెంకటమ్మ వెంకటస్వామి, మండల కార్యదర్శి బయ్య రాములు, పెద్దకొత్తపల్లి మత్స్యకార సంఘం అధ్యక్షుడు పెబ్బేటి రామస్వామి, కార్యదర్శి నడిపన్న మల్లేష్, మారేడు దీన్నే అధ్యక్షుడు పెబ్బేటి రేనయ్యతో పాటు సంఘం సభ్యులు పెబ్బేటి కుర్మయ్య, బాల నారాయణ, ఆర్కే కుర్మయ్య, ముత్తన్న గారి బాలస్వామి, తొండి మల్లేష్, పవన్ కళ్యాణ్, గొడుగు శంకర్, అవగారి శివయ్య, కొనమోని సత్యనారాయణ, గోవిందు లింగం,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు తగిలి వెంకటస్వామి, శంకర్, నరేందర్, సుభాష్, యాదగిరి, నరహరి తదితరులు హాజరయ్యారు. నాయకులు మాట్లాడుతూ మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

# విద్య సమాజ మార్పుకు ఆయుధం : ఎంఈఓ శ్రీనివాసరెడ్డి



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే. ఆడపిల్లలకు చదువు అవసరం లేదన్న కాలంలోనే ఆమె సమాజాన్ని ఎదిరించి విద్యను ఒక ఉద్యమంగా మార్చారు. ఆమె చేసిన త్యాగాల ఫలితంగానే ఈరోజు బాలికలు, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వస్తున్నారు అని అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, విద్య అనేది కేవలం ఉద్యోగాల కోసమే కాదు, మంచి మనుషుల్ని తయారు చేసే సాధనం. సావిత్రిబాయి పూలే గారి జీవితం ప్రతి విద్యార్థికి ఒక పాఠం. విద్యార్థులు ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణతో చదువుతూ సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలి అని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు కూడా విద్యను ఒక బాధ్యతగా, సేవగా భావించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని సూచించారు. విద్య ద్వారానే సమానత్వం, సామాజిక న్యాయం సాధ్యమవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో సావిత్రిబాయి పూలే ఆశయాలను నిత్యజీవితంలో అమలు చేస్తామని ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

సూర్య
www.suryaa.com



## ఘనంగా చదువుల తల్లి సాయిత్రిబాయి పులే జయంతి వేడుకలు



**దామర గిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని క్యాతన్ పల్లి గ్రామంలో శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ గోవిందు అధ్యక్షతన మొదటి మహిళా చదువుల తల్లి సాయిత్రి బాయి పులే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ,మాజీ సర్పంచ్ నారాయణ,వార్డు సభ్యులు నర్సింహ , బాలప్ప తో పాటు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడ మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతి సందరరేగా జాతీయ మహిళా ఉపాధ్యాయ మహోత్సవ కార్యక్రమం.



**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాల ధన్వాడ లో మహాత్మా జ్యోతి రావు పూలే విద్య అభివ ృద్ధి సేవ సంఘం అద్యక్షులు నీరటి రాఘవేందర్ నాయుడు ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి జడల బాల్ రాజ్ అధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందరరేగా జాతీయ మహిళా ఉపాధ్యాయ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా పి జ్యోతి రామచంద్రయ్య ధన్వాడ సర్పంచ్ మాట్లాడుతూ సావిత్రిబాయి సేవలను కొనియాడారు భవిష్యత్ తరం లో ఆమె ఆశయాలను కొనసాగించాలని విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్బంగా శ్రీమతి గాయత్రి మండల విద్యాధికారి ధన్వాడ మాట్లాడుతూ మహిళలకు విద్యను అందించిన సరస్వతీ మాత, సామాజిక విప్లవానికి పునాది వేసిన విప్లవ పోరాట యోధురాలు. నవ భారత నిర్మాణానికి నాంది పలికిన సామాజిక సంఘ సంస్కర్త అణగారిన వర్గాల విముక్తి కోసం పోరాటం చేసిన మహనీయురాలు, భారత దేశ చరిత్రలో కుల నిర్మూలన కోసం రాజీ లేని పోరాటం చేసిన యోధురాలు,.సామాజిక అసమానతలను, రూపు మాప టం కోసం నిరంతరం ఉద్యమాలు చేసి భర్త అడుగుజాడలలో నడిచిన మహానీయురాలని వారు కొనియాడారు.ఈ కార్యక్రమానిలో యం. గాయత్రీ మండల విద్యాధికారి , పూజారి నర్సింలు ఉప సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు ప్రదీప్ కుమార్ , శోభారాణి, పి రామచంద్రయ్య, రాఘవేందర్ రెడ్డి, జయప్రకాష్, ఇరానీ జుట్ల సుదర్శన్ గౌడ్, విషు?వర్ధన్ రెడ్డి, కావలి రవికుమార్, కురుమూర్తి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు సావిత్రిబాయి పూలే సూర్తితో ముందుకు సాగాలి - జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను.



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** సావిత్రిబాయి పూలే జయంతి సందరరేగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ లో నిర్వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూమహిళలు సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వారు జీవితంలో ఎదుర్కొన్న ఒడిదుడుకులను, వాటన్నిటిని అధిగమించి తాను చదువుకోవడంతో పాటు మొదటిసారిగా సమాజంలో మహిళ లు చదువుకోడానికి ప్రోత్సహించి పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని, వారి సూర్తితో మహిళలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని, మహిళా సాధికారత దిశగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, జిల్లా మత్స్య శాఖ అధికారి రహమాన్, డీ పీ ఆర్ వో రషీద్, డీ పీ వో సుధాకర్ రెడ్డి, సీ పీ వో ఖగ వాహన్, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు,వసతి గృహాల వార్డెన్లు, బీసీ సంక్షేమ శాఖ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల ఆశాదీపం సావిత్రిబాయి పూలే



**మాగనూర్ సూర్య న్యూస్ :** మహాత్మా సావిత్రిబాయి పూలే 195 జన్మదినం పురస్కరించుకొని మండలంలోని నేరేడగంలో శనివారం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి దాసరి వెంకటమ్మ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే కీర్తించబడ్డారని కొనియాడారు. భారత సమాజం దశాబ్దాలుగా మోసుకున్న అంధకారానికి ఎదురొడ్డి వెలువైన దీపం సావిత్రిబాయి పూలే అన్నారు.దేశంలో మహిళా విముక్తిని కలంతో ప్రశ్నించిన తొలి కవయిత్రి. భర్త జ్యోతిరావు పూలతో కలిసి పూణేలో 1848లో మహిళల కోసం మొట్టమొదటిసారిగా బాలికా పాఠశాలను ఏర్పాటు చేశారన్నారు. సావిత్రిబాయి పూలేని స్మరిస్తూ ఆమె చేసిన పోరాటాలు మహిళా సాధికారత,ఆమె చేసిన పోరాటాన్ని స్మరించుకోవటం, మన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవి రాజా, మాజీ ఎంపిటిసి ఎల్లారెడ్డి, వార్డు సభ్యులు,గ్రామస్తులు,యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల విద్యకు మాతృమూర్తి సావిత్రిబాయి పూలే...



**నర్వ సూర్య న్యూస్:** మహిళా విద్యకు మార్గదర్శకురాలు, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని శనివారం రోజు నర్వ మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. భారతదేశంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా చరిత్ర స ృష్టించారు. కుల వివక్ష లింగ అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన సావిత్రిబాయి పూలే సేవలను ఈ సందరరేగా ప్రజలు స్మరించుకుంటున్నారు. శనివారం రోజు నర్వ మండల పరిధిలోని సిపూర్ గ్రామంలో సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గౌరవంగా జరుపుకున్నారు. ఈ సందరరేగా గ్రామ సర్పంచి చంద్రశేఖర్ మరియు ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్ వెంకటేశం మాట్లాడుతూ మహిళల విద్యకు మాత ృమూర్తి సావిత్రిబాయి పూలే అని అన్నారు. సావిత్రిబాయి పూలే జీవిత ప్రయత్నాలు ముఖ్యంగా మహిళలకు విద్య అందించడం మరియు సమానత్వంలో ఆమె చేసిన శ్రమ పై ప్రత్యేకంగా వివరించడం జరిగింది. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రజలు మరియు వివిధ విద్యాసంస్థలు సామాజిక సంఘాలు ఆమెకు నివాళులు అర్పిస్తూ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పంచాయతీ సెక్రెటరీ గంగాధర్, రంగారెడ్డి, ఎల్ కురుమూర్తి, భాస్కర్ రెడ్డి తదితర గ్రామ పెద్దలు అందరు కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమెకు నివాళులు అర్పిస్తూ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ గాయత్రి దేవి, ఏఎన్ఎం సిస్టర్, ఆశ వర్కర్ నరసమ్మ, గోపి, నర్సింలు, కురుమారెడ్డి ఈశ్వరయ్య, తదితర గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## బీసీ జాగృతి సేన ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వేడుకలు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు సూర్తి డిగ్రీ కళాశాల లో బిసి జాగ ృతి సేన ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మరియు నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీసీ జాగ ృతి సేన రాష్ట్ర అధ్యక్షులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే (1831–1897) భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త మరియు కవయిత్రి, ఆమె తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి బాలికల విద్య, అణచివేతకు గురైన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేశారు, 1848లో దేశంలోనే మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించి, కుల, లింగ వివక్షలకు వ్యతిరేకంగా, వితంతు వివాహాలు, కులాంతర వివాహాలకు మద్దతు ఇచ్చారు, ఆమె కృషి స్త్రీ విముక్తికి, సామాజిక సమానత్వానికి మార్గం చూపింది. అని అన్నాడు తెలంగాణ ఉద్యమకారుడు క ృష? మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితం, పోరాటాలు విద్యకు ప్రాధాన్యత, ఆమె ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మారు, అని విద్యార్థులు మన ఆదర్శంగా తీసుకోవాలని మాట్లాడారు కళాశాల ప్రిన్సిపాల్ పద్మ మాట్లాడుతూ 1848లో భర్తతో కలిసి పూణేలో బాలికల కోసం పాఠశాల స్థాపించి, భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచారు. అని ప్రతి ఒక్క మహిళ ధైర్యంతో ముందుకు వెళ్తేనే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరని కోరింది ఈ కార్యక్రమంలో బీసీ జాగ ృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ , జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య , లు మాట్లాడుతూ కుల, లింగ వివక్షలకు వ్యతిరేకంగా పోరాటం ఆమె క ృషి స్త్రీ విముక్తికి, సామాజిక సమానత్వానికి మార్గం చూపిందిఆమె జీవితం, విద్యాబోధనకు అంకితం చేశారు. అని గొప్ప వ్యక్తులను ఆదర్శంగా బాటలో నడవాలని కోరారు . ఉద్యమకారుడు క ృష?, మద్దూరు మండల అద్యక్షులు వెంకటయ్య, రాము, క ృష? ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆదర్శం సావిత్రిబాయి పూలె.

**కోస్గి సూర్య న్యూస్:** భారతదేశంలోని మహిళలందరికీ ఆదర్శం సావిత్రిబాయి పూలే అని కోస్గి తహసిల్దార్ బక్క శ్రీనివాసులు అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.మండల విద్యా వనరుల కేంద్ర ఆవరణలోని జ్యోతిబాపూలే,



సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం అస్ప ృశ్యత వెనుకబాటు తనం కొరకు తమ జీవితాంతం పోరాటం చేసిన మహనీయులన్నారు అన్నారు. మండల అభివ ృద్ధి అధికారి శ్రీధర్ మాట్లాడుతూ గుడి కన్నా బడి ముఖ్యమని చదువుకుంటే దేనినైనా సాధించవచ్చు అని ప్రతి ఒక్కరు చదువుకొనుటకు క ృషి చేయాలని కోరారు. బీసీ సంఘం జిల్లా సీనియర్ నాయకుడు వేణుగోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే, ఆశయాలను కొనసాగించాలని అన్నారు.మండల టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హిందీ ప్రచార సభ కార్యదర్శి రాజు, కొడంగల్ తాలూకా జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ యాదవ్,సీబీ వెంకటేష్, కోస్గి మండల బీసీ సంఘం అధ్యక్షులు బాలక ృష? గౌడ్, చెన్నారం సర్పంచ్ క ృష?య్య, మాజీ సర్పంచ్ కావలి రాములు,గిరిజ శ్రీ, అరుణమ్మ, పద్మ, సమత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు



**దామర గిద్ద సూర్య న్యూస్ :** భారతదేశంలో మహిళా విద్య కోసం, సామాజిక సమానత్వం కోసం, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన ధీర వనిత సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ ,రైతుసంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దామరగిద్ద మండల కేంద్రంలో సావిత్రి భాయి పూలే 195 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా సావిత్రిబాయి పూలే యొక్క చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ తన భర్త అయిన జ్యోతిరావు పూలేతో కలిసి భారతదేశంలో మొదటి మహిళా పాఠశాలను ఆమె ప్రారంభించారన్నారు. వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా గళమెత్తి, స్త్రీ సాధికారతకు మార్గదర్శకురాలిగా నిలిచారాని వారు తెలిపారు. కుల వ్యవస్థపై పోరాటంతో పాటు, కులమత భేదాలు లేని సమాజం కోసం, అట్టడుగు వర్గాల హక్కుల కోసం పోరాడారు. మహిళల హక్కుల కోసం, వారి సాధికారత కోసం తన జీవితాన్ని అంకితం చేశారని వారు కొనియాడారు. అన్ని సామాజిక మూస ధోరణులను ఛేదించారు. కులమత భేదాలు లేని సమాజం కోసం, అట్టడుగు వర్గాల హక్కుల కోసం సామాజిక అసమానతలను అంతం చేసి, అందరికీ సమానత్వం సాధించాలనే లక్ష్యంతో సామాజిక విప్లవకారిణిగా అనునిత్యం పోరాడారని, ఆమె సూర్తితో సామాజిక న్యాయంకోసం, అణిచివేత, దోపిడీకి వ్యతిరేకంగా ప్రతీ ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జోషి,శివకుమార్,అశోక్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఖాజ,హన్మంతు,భీంశప్ప, మోహన్,కనకప్ప, మహేష్, బసంత్, వీరప్ప,నర్మద తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు.



**పదర. సూర్య న్యూస్ :** పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో శనివారం నాడు సావిత్రిబాయి పూలే 128వ జయంతి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పదర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా ప్రభుత్వము మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవాలని ప్రకటించడంతో ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు పూల్య నాయక్. వెంకట్ రెడ్డి. తదితరు ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
4 జనవరి 2026

## ఘనంగామహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే, జయంతి వేడుకలు
### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్, సూర్య న్యూస్:** ప్రముఖ సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శనివారం నాగర్ కర్నూల్ సమీక ృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాన సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నాగర్ కర్నూల్, డిఇఓ రమేష్ కుమార్ ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర?యించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారి అధికారికంగా మహిళా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లాలోని 15 మంది ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉప్పునుంతల జిల్లా పరిషత్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** స్త్రీల విద్యాభివృద్ధి కోసం జీవితాంతం కృషి చేసిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. శనివారం ఉప్పునుంతల మండలంలోని పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెల్టూరు జిల్లా పరిషత్ పాఠశాలతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజస్వ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు నీల శ్రీధర్, సతీష్, శ్యాంసుందర్, అజ్మతుల్లా, చంద్రశేఖర్, శ్రీనివాసులు, రాజు, శ్యామల గౌరి, కల్పన, కవిత, బిల్కిస్, రాజవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుక



**కోడేరు, సూర్య న్యూస్ :** స్త్రీల విద్యాభివృద్ధి కోసం జీవితాంతం కృషి చేసిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శప్రాయమని మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ కే రాఘవేందర్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని మోడల్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ కె రాఘవేందర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికల విద్యకు సావిత్రిబాయి చేసిన సేవలు చిరస్మరణీయం
### మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్



**లింగాల, సూర్య న్యూస్ :** సావిత్రిబాయి తన జీవితాన్ని త్యాగం చేసి బాలిక విద్యా బోధనకు అంకితమైందని, బాలికల విద్యకు ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ అన్నారు. శనివారం దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మండలంలో ఘనంగా జరుపుకున్నారు. లింగాల హై స్కూల్, అప్పాయి పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఆమె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే భారతదేశ చరిత్రలో భర్తతో పాటు ఉద్యమ జీవితంలో కలిసి నడిచిన ఆదర్శమూర్తి అని అన్నారు. బాలికల విద్యా కోసం సావిత్రిబాయి చేసిన కృషిని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. విద్యార్థులకు ఉపన్యాస పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో మహిళ ఉపాధ్యాయురాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పుట్ట శ్రీనివాస్ రెడ్డి,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మేడికొండ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**ఐజ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని మేడికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. అనేక సామాజిక అడ్డంకులను ఎదుర్కొని మహిళా విద్య కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. స్త్రీ విద్యా వికాసానికి ఆమె వేసిన పునాదుల వల్లే నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఉపాధ్యాయ బృందం శాలువాలతో ఘనంగా సన్మానించారు. మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్షరాయుధంతో సమాజాన్ని మార్చిన వీర వనిత సావిత్రిబాయి పూలే : ఎంఈఓ జి .సురేష్



**మల్దకల్ సూర్య న్యూస్:** అక్షరాయుధంతో సమాజాన్ని మార్చిన వీరవనిత అని ఎంఈఓ జి సురేష్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే 195 జయంతి ఘనంగా నిర్వహించారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి చేసిన సేవలను ఉపాధ్యాయ బృందం కొనియాడారు. పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులు వరలక్ష్మి, లోకేశ్వరి, పద్మలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయ బృందం తో కలిసి వారికి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జి సురేష్ మాట్లాడుతూ: సావిత్రిబాయి పూలే భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా మహిళలకు విద్యా అవకాశాలు కల్పించేందుకు తన జీవితాన్ని అర్పించిన మహోన్నత యోధురాలుగా నిలిచారన్నారు. మహిళా సాధికారత, సమానత్వం, విద్య హక్కు కోసం ఆమె చూపిన దారి నేటికీ సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆమె ఆలోచనలు, విలువలు స్ఫూర్తిగా తీసుకొని, బాలికల విద్యాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## మహిళల చైతన్య స్ఫూర్తి. సావిత్రిబాయి పూలే..



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** మహిళల చైతన్య స్ఫూర్తి సావిత్రిబాయి పూలే అని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష? అన్నారు. శనివారం అలంపూర్ చౌరస్తాలోని జ్యోతిరావు పూలే గురుకుల బాలుర పాఠశాల కళాశాలలో. పుల్లూరు జ్యోతిరావు పూలే గురుకుల బాలికల పాఠశాలలో కళాశాలలోనూ సావిత్రిబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి వేడుకలను జయప్రదం చేశారు. సమాజ సేవలో సావిత్రిబాయి పూలే స్త్రీల విద్యాభివృద్ధి కోసం పాటుపడిందని. నేడు సమాజంలో స్త్రీల అభివృద్ధి రంగంలో రాణి గలిగారంటే సావిత్రవే పూలే కృషి ప్రధానమైనదని కొనియాడారు. మీరు సమాజంలో మహిళలు సమానత్వ కోసం ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం వలన మహిళలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**గద్వాల్ సూర్య ప్రతినిధి:** భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు మహిళా విద్యకు మార్గదర్శి సావిత్రిబాయి పూలే గారి 195వ జయంతి వేడుకలను ప్రిన్సిపాల్ కె రాజు ఆదేశాల మేరకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల గద్వాల నందు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ఉపాధ్యాయ బృందం తెలియజేశారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి అని సమాజంలో ఉన్న అనేక రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషిచేసిన సామాజిక ఉద్యమ కార్ని అని ఆమె చేసిన సేవలను ఉపాధ్యాయులు కొనియాడారు. తదనంతరం పాఠశాల మహిళా ఉపాధ్యాయులు కళ్యాణి గారు అనిత విజయలక్ష్మి రాధ లను ఘనంగా సత్కరించారు అనంతరం కేక్ కటింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బంగారు తేజ ప్రేమ్ కుమార్ శశిధర్ శ్రీనివాస్ శ్యామ్ నాగరాజు ప్రవీణ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు
### సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ధరూర్ సర్పంచ్ డిఆర్ విజయ్ కుమార్



**ధరూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని హరిజనవాడ మండల ప్రాథమిక పాఠశాలలో భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీ విద్య కోసం పాటుపడిన సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. హరిజన వాడ, స్థానిక సిపిఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా సర్పంచ్ డిఆర్ విజయ్ కుమార్ ను, స్థానిక వార్డు మెంబర్లను పాఠశాల ఉపాధ్యాయులు సాల్వా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ యోగేందర్, పాఠశాల ఉపాధ్యాయులు,వార్డు సభ్యులు ఖాజాబీ, ఆంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు





**ధరూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉప్పేర్ పాఠశాలలోమహాత్మ సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం" ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పేరులో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పి నారాయణరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ శ్రీమతి సావిత్రిబాయి పూలేకి ఘనంగా నివాళులర్పించి విద్యార్థులను ఉన్నత విద్యలో ఉందడానికి ప్రబోధించడం జరిగింది. మహిళా ఉపాధ్యాయినులకు గేమ్స్ నిర్వహించి గెలుపొందిన ఉపాధ్యాయులకు బహుమతులు మరియు మహిళ ఉపాధ్యాయినులు అందరినీ శాలువాతో సత్కరించి గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతాప్, శ్రీకాంత్ , రాజేందర్ ,జగదీశ్వరా చారి, స్వప్న, రామకృష? , గౌరీ శంకర్,జయరాజు, సుధాకర్, సంపత్ కుమార్,వెంకటరాములు పి.డీ.రమణ, కాంప్లెక్స్ సిఆర్పి అజం పాషా,యువరాజు,రాజ్యలక్ష్మి,, కవిత, మల్లేశ్వరి, తైసీన్ లు పాల్గొన్నారు. విద్యార్థినిలలో ఇన్స్పైర్ చేసే ఇలాంటి కార్యక్రమాలు చాలా ఉపయోగత్వం అవుతాయి అని ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు పి.నారాయణ రావు తెలిపారు.

## ఐజలో ఘనంగా సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు



**ఐజ సూర్య న్యూస్ :** భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఐజ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు, వివిధ ప్రజా సంఘాలు, ఎమ్మార్పీఎస్ నేతలు, కుల సంఘాల ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు మరియు పట్టణ ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే సూర్తితో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం.

## సావిత్రిబాయి పూలే సూర్తితో విద్యార్థులు ముందడుగు వేయాలి ప్రిన్సిపాల్ రఘుపతి రెడ్డి.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని లిటిల్ బడ్స్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే మహిళా విద్య, మహిళా సాధికారిత కోసం చేసిన పోరాటాన్ని పాఠశాల యాజమాన్యం స్మరించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ, విద్య ద్వారా సమాజంలో మార్పు సాధ్యమని సావిత్రిబాయి పూలే నిరూపించారని, ఆమె చూపిన పట్టుదల నేటి మహిళా ఉపాధ్యాయులకు ఆదర్శమని కొనియాడారు. మహిళల విద్య కోసం సామాజిక అడ్డంకులను ఎదుర్కొని ముందుకు సాగిన ఆమె జీవితం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుందని అన్నారు.అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. విద్యా రంగంలో వారి సేవలను ప్రశంసిస్తూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్‌తో పాటు ప్రిన్సిపల్, మహిళా,పురుష ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ నిర్వహించిన ఈ వేడుక విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది.

## తొలి అక్షర జ్యోతి సావిత్రిబాయి పూలే - తహసిల్దార్ శ్రీనివాస్



**నవాబుపేట్ సూర్య న్యూస్:** భారతదేశంలో బాలికలు,మహిళల జీవితాలలో విద్య వెలుగులు నింపిన తొలి అక్షర జ్యోతి సావిత్రిబాయి పూలే అని తహసీల్దార్ శ్రీనివాస్ పేర్కొన్నారు.శనివారం భారతదేశం తొలి మహిళా ఉపాధ్యాయురాలు,సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే 195వ, జయంతి సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ,ప్రైవేట్ పాఠశాలల్లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశంలో 18వ, శతాబ్దంలో సమాజంలో మహిళలు చదువుకోరాదని, బాల్యవివాహాలు, కుల వివక్ష, అంటరానితనం, వితంతువులకు గుండు గీయించడం వంటి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా సావిత్రిబాయి పూలే పోరాటం చేసిన ధీర వనిత అని,మహిళలు బయటకు వెళ్లడం అపచారమని, ఆ రోజుల్లో సావిత్రిబాయి పూలే పాఠశాలకు వెళుతుంటే ఆమె పైన బురద,పేడ నీళ్లు చల్లేవారని, ఎన్నో అవమానాలను ఎదుర్కొని తన చదువు కొనసాగించి భారతదేశంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా ఘనత సాధించిందని.దీంతో వేలమంది బాలికలకు విద్యను బోధించిందని,నేటితరం ఉపాధ్యాయులకు, మహిళలకు, బాలికలకు సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శప్రాయమని,ప్రతి ఒక్కరూ ఆమె అడుగు జాడల్లో నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిటి సువర?,ఆర్ఐలు రామాంజనేయులు, గాయత్రి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వేడుకలు




**పాలమూరు సూర్య న్యూస్:** భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి ఆధ్వర్యంలో శనివారం ఆ సంఘం కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మహిళా సాధికారతను సాధిద్దాం,లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడుదాం, మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శనీయం అని కొనియాడారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐ డబ్బులు జిల్లా అధ్యక్షురాలు జి. భార్గవి, పట్టణ కార్యదర్శి ఎం ఇందిరా, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు





**మక్తల్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని కర్ని గ్రామంలో మక్తల్ పట్టణ కేంద్రంలోని జ్యోతిరావు పూలే చౌక్ వద్ద బీసీ సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం నేతలు మాట్లాడుతూ 19వ శతాబ్దంలోనే సామాజిక వివక్షను ఎదిరించి మహిళా విద్య కోసం సావిత్రిబాయి చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే ఆమె వేసిన అక్షర పునాదులే కారణమని, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ సూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కర్ని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ చదువు ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన సావిత్రిబాయి పూలే అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషి చిరస్మరణీయమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు వాకిటి ఆంజనేయులు, శ్రావణ్ కుమార్, నరసింహులు, వార్డు సభ్యులు మొగలప్ప, ఉపాధ్యాయులు డి.వెంకటేష్, రమ్య, కల్పనలు పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా కేంద్రంలో ఘనంగా సావిత్రిబాయి పూలే 195 జయంతి వేడుకలు





**పాలమూరు సూర్య న్యూస్:** తొలి భారతీయ మహిళ ఉపాధ్యాయురాలు, గొప్ప సంఘసంస్కర్త, రచయిత్రి, అక్షర సమరం చేసి, మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచిన సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలో పలు సంఘాలు, పార్టీలు, ఉద్యోగులు మహిళలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.సమాజానికి సావిత్రిబాయి పూలే అందించిన సూర్తివంతమైన ఘటనలు, జీవిత అంశాలను, విద్యా రంగ సేవలను కొనియాడారు. టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆ సంఘం ఆధ్వర్యంలో పాత డీఈఓ కార్యాలయం ఆవరణలోని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్ప సామాజిక విప్లవకారిణి అని, స్త్రీల చదువు , వితంతు పునర్వివాహాల కోసం, కరువు కాటకాలలో పేదలను ఆదుకోవడం వంటి గొప్ప సామాజిక,ఉద్యమ సంఘసంస్కర్త అని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పి ఉమాదేవి, జిల్లా కోశాధికారి వి భాస్కర్,నాయకులు పాల్గొన్నారు. డైట్ కళాశాలలో నగరంలోని డైట్ కళాశాల ప్రాంగణంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా అధ్యాపకులకు సావిత్రిబాయి పూలే జయంతి పురస్కారాలు అందజేసి పూలమాలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సూపర్డెంట్ కే.రామకృషా?రావు, శ్రీకాంత్, జనార్దన్ రెడ్డి, ముజుబుర్ రెహమాన్, గులాం మోహిద్దీన్, బసవరాజుఅప్ప, విషు?, భాను ప్రకాష్, రియాజుద్దీన్, జవహర్ గౌడ్ పాల్గొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో....సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా శనివారం పాత పాలమూరులో సావిత్రిబాయి చిత్రపటానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.1831 లో మహారాష్ట్ర సతారా జిల్లాలో జన్మించిన సావిత్రిబాయి పూలే సావిత్రిబాయి పూలే మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా మహిళా విద్య సామాజిక న్యాయం కోసం ఆమె భర్త జ్యోతిరావు పూలే తో కలిసి బాలికల కోసం మొట్టమొదట పాఠశాలల స్థాపించారని,ఆమె కృషి ఫలితంగానే నేడు మహిళలు విద్యలో ముందుకు రాగలుగుతున్నారని కొనియాడారు. కేంద్ర బీజేపీ మోడీ ప్రభుత్వం పేదలు బడుగు బలహీన వర్గాలకు విద్య వైద్యం లేకుండా చేస్తున్నాడని, సావిత్రిబాయి పూలే సూర్తితో విద్య వైద్యం సదుపాయాల కోసం పోరాడాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బొల్లె చంద్రకాంత్, శేఖర్,వెంకన్న, కేశవులు, పద్మ, ఈశ్వరమ్మ, జయమ్మ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు. పాత పాలమూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు,రిటైర్డ్ టీచర్ పి.నారాయణమ్మ ,స్కూల్ అసిస్టెంట్. విజయలక్ష్మి పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి సమాజానికి సావిత్రిబాయి పూలే అందించిన సేవలను కొనియాడారు. విద్యార్థులు ప్రదర్శించిన సావిత్రిబాయి పూలే వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు కే.ప్రవీణ్ కుమార్, ట్రైనీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.





## మహిళా హక్కుల పోరాటానికి మార్గదర్శి సావిత్రిబాయి పూలే



**సూర్య మేజర్ న్యూస్:** చిన్నంబావి మండలం మహిళ హక్కుల పోరాటానికి మార్గదర్శి మహిళల ఆర్థిక స్వాతంత్రానికి కుల వివక్షతకు కృషిచేసిన మహానీయురాలు సావిత్రిబాయి పూలే, ప్రిన్సిపల్ లింగస్వామి అన్నారు శనివారం మండల కేంద్రంలోని వివేకానందస్కూల్ సావిత్రిబాయి జయంతి వేడుకలను నిర్వహించారు, ఈ కార్యక్రమానికి, పాల్గొని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు భర్త జ్యోతిరావు, పూలేప్రోత్సాహంతో విద్యను అభ్యసించి ఉపాధ్యాయురాలుగా,ే సవలందించారని కొనియాడారు, మొట్టమొదటిమహిళా, ఉపాధ్యాయురాలు గా మహిళల విద్య కోసం కృషి చేస్తు ఎన్నో పాఠశాలలు సామాజిక సేవలు చేశారని, వివరించారు, అనంతరం పాఠశాలలో,నిర్వహించారు.

## స్త్రీల విద్యకు సావిత్రిభాయి పూలే కృషి

### సోషల్ వెలోర్ బాలికల గురుకుల ప్రిన్సిపల్ మాదవి



**కొత్తకోట రూరల్ సూర్య:** స్త్రీల విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే అని ఎనలేని కృషి చేశారని ప్రిన్సిపల్ మాదవి అన్నారు.కొత్తకోట మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాదవి మాట్లాడుతూ...స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు కృషి చేసిన భారతదేశ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆమె భర్తతో కలిసి బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించారన్నారు.అనేక ఒడిదుకులను ఎదుర్కొన్న ఆమె గొప్ప సంఘ సంస్కర్తగా ఎదిగీ పట్టు విడవకుండా స్త్రీల విద్యకు కృషి చేశారన్నారు.సావిత్రి బాయికి తక్కువ కాలంలోనే మంచి గుర్తింపు వచ్చిందన్నారు.భారత దేశపు మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా,గొప్ప రచయిత్రిగా సావిత్రిబాయి పూలే చేసిన సేవలను మరవకుండా ఆశయాల కోసం ముందుకు సాగుదామన్నారు. కార్యక్రమంలో గురుకుల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు



**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు సావిత్రిబాయి జయంతి వేడుకలు మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలవేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. పాఠశాల కళాశాలలో ఉత్తమ ఉపాధ్యాయినీలను ఎంపిక చేసి సన్మానం చేశారు. బాలికల ఉన్నత పాఠశాల నందు ఫిజికల్ సైన్స్ టీచర్ సురేఖ ను సన్మానించారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు మహిళా అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయ బృందం జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపల్ సైదులు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## అడ్డగోలుగా ఇసుక రవాణా చోద్యం చూస్తున్న అధికారులు



**తెలకపల్లి సూర్యన్యూస్:** అడ్డగోలుగా ఇసుక రవాణా జరుగుతున్నా అధికారులకు మాత్రం పట్టకుండా పోతుందని ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు, ఎంతోకాలంగా దుందుభి వాగు వెంట ఇసుక తోడుకుని టిప్పర్లకు ఎత్తుకొని పగలు రాత్రి తేడా లేకుండా ఏదేఛగా వివిధ గ్రామాలకు ఇసుక తరలింపు జరుగుతుంది, తెలకపల్లి నాగర్ కర్నూల్ లింగాల తదితరాల మండలాల గ్రామాలకు టిప్పర్ల ద్వారా ఇసుక రవాణా ఎగుమతి చేస్తున్నారు, ఇసుక మాఫియా రూ. లక్షల్లో అక్రమ సంపాదనకు తెర లేపారు, కొంతమంది అధికారులు ఇసుక మాఫియా నుంచి నెలవారి ముడుపులు అందుకుంటూ తమకు ఏమి పట్టనట్లు చోద్యం చూస్తున్నారు, ఇసుక మాఫియా ఆగడాలు అధికారుల కను సన్నల్లో నడుస్తుందని ఆరోపణలు చేస్తున్నారు, వివిధ ఎత్తుగడలతో దుందుభి వాగు హరివాహక గ్రామాల నుంచి ఇసుకను తోడేస్తున్నారు, ఇసుక అక్రమ రవాణాపై అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా, పట్టించుకునే పరిస్థితి లేకుండా పోవడం దురద ృష్టకరమని విమర్శిస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణా నివారణకు చర్యలు చేపట్టాలని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బేడ బుడగ జంగాల అధ్యక్షుల ఏకగ్రీకం ఎన్నిక



**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** దేవరకద్ర నియోజకవర్గం అధ్యక్షుడు సిరివాటి జంగం రవి, దేవరకద్ర మండలం అధ్యక్షుడు పోన్నకంటి శ్రీనివాస్ చిన్న చింతకుంట మండలం అధ్యక్షుడు గగనం శంకర్ కౌకుంట్ల మండల మండలం అధ్యక్షుడు సిరివాటి తిరుపతయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజె హెచ్‌పిఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సిరివాటి శ్రీనివాసులు జిల్లా అధ్యక్షులు పోన్నకంటి రాంబాబు మహిళా అధ్యక్షురాలు సిరిగిరి పారిజాతమ్మ మాజీ జిల్లా అధ్యక్షులు రాచూరి శ్రీనివాసులు గగనం మన్యం మాజీ దేవరకద్ర నియోజకవర్గం అధ్యక్షులు సిరిగిరి శీను సిరివాటి కరా?కర మరి వివిధ మండల నాయకులు సిరిగిరి పరుశురాం సిరిగిరి వెంకటేష్ సిరిగిరి మహేందర్ వెంకటగిరి సర్పంచ్ పొన్నగంటి లక్ష్మయ్య సిరిగిరి కురుమన్న మరియు కుల సంఘాలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ హనుమంతు నాయక్



**గోపాల్పేట సూర్య :** మండల పరిధిలోని జింకలబీడు తాండ లో శనివారం అంగన్వాడి కేంద్రాన్ని సర్పంచ్ హనుమంతు నాయక్ సందర్శించారు కేంద్రం లో పిల్లలకు పోషకాహార పంపిణీ ఆరోగ్య సంరక్షణ ప్రీస్కూల్ విద్యా వంటి సేవలు పై ఆరా తీశారు సిబ్బంది పనితీరు రికార్డుల నిర్వహణ పరిశీలించారు. అంగన్వాడి టీచర్ చంద్రకళ ఆశ వర్కర్ మంగమ్మ బుక్కు కీపర్ ఎల్లయ్య తదితరులున్నారు.

## ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మదనాపురం సర్పంచి శారద రామకృష యాదవ్



**మదనాపురం సూర్య:** రాజ్యసభ సభ్యులు ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా నూతనంగా ఎన్నికైన మదనాపురం సర్పంచ్ శారద రామక ృష? ను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదనాపురం సర్పంచ్ ఎన్ ఎస్ యు ఐ నేషనల్ లీగల్ సెల్ మెంబర్ అక్బర్ , మదనాపూర్ మండల్ సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ సుక్క మహేష్, స్టేట్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ క ృష?వర్ధన్ రెడ్డి, కోటేశ్వర్, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత, మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ

### - ఉద్యోగం పొందేందుకు అవకాశం కల్పిస్తున్న ప్రభుత్వం

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**సూర్య, వనపర్తి ప్రతినిధి** :నిరుద్యోగ యువత, మహిళలకు వనపర్తి జిల్లాలోని స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా ఉచిత నైపుణ్య శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి, కొన్ని సంస్థలలో ఉద్యోగం పొందేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.శనివారం ఉదయం మర్రికుంట మెడికల్ కళాశాల పక్కన ఉన్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుట్టగొడుగుల సాగు శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పం నెరవేరాలంటే జిల్లాలోని మహిళలు స్వయం ఉపాధికి ముందుకు రావాలని సూచించారు.ఆర్సెటి ద్వారా మహిళలకు,నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,శిక్షణ పొందిన వారికి వివిధ సంస్థలో ఉపాధి అవకాశాలు సైతం కల్పించడం జరుగుతుందన్నారు.మహిళలు యూనిట్లు పెట్టుకొని పారిశ్రామికవేత్తలుగా మారేందుకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలు సైతం ఉలిస్తున్నాయన్నారు.పి.యం. ఈ.జి.వై ద్వారా 20 శాతం సబ్సిడీ రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తాము ఉపాధి పొందుతూ మరొకరికి ఉపాధి కల్పించాలని సూచించారు. గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ ద్వారా ఇస్తున్న శిక్షణ పై గ్రామీణ స్థాయిలో ప్రచారం కల్పించి మరింతమంది శిక్షణకు ముందుకు వచ్చే విధంగా చూడాలన్నారు.పుట్టగొడుగుల సాగు పై జనవరి 3నుండి 12వ తేదీ వరకున్ 10 రోజుల పాటు ఇవ్వనున్న శిక్షణ కార్యక్రమంలో బాగా నేర్చుకొని యూనిట్లు ప్రారంభించి ఆర్థిక సాధికారత సాధించాలని సూచించారు.మొదటి విడతలో వన్ జి.పి. వన్ బిసి సఖి శిక్షణ కార్యక్రమం ద్వారా బ్యాంకు లావాదేవీలు, ఆర్థిక విద్యా, సైబర్ నేరాల పై శిక్షణ పొంది ఉత్తీర?త సాధించిన 28 మంది మహిళలకు కలెక్టర్ తన చేతుల మీదుగా ధ్రువపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్సెటి ప్రాజెక్ట్ డైరెక్టర్ అనిల్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమా ర్, డి.పి.యం. నాగమల్లిక, ఆర్సెటి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం

### - జిల్లా విద్యాధికారి డాక్టర్ ఎం. గోవిందరాజు



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** మహిళా ఉపాధ్యాయ పక్షపాతి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం పి ఆర్ టి యు టి ఎస్ నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికలఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా హాజరు అయినా జిల్లా విద్యాధికారి ఎం.గోవిందరాజు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో మహిళా ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. నిరంతరం కుటుంబ బాధ్యతలను మోస్తూ ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించడంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర ప్రముఖమైనదని ఈ సందర్భంగా వారు కొనియాడారు. పిల్లల మానసిక ప్రవర్తనను అంచనా వేసి అన్ని రంగాలలో విద్యార్థులను సుశిక్షితులుగా చేయడంలో మహిళా టీచర్లు ముందంజలో ఉన్నారని వారు కొనియాడారు. విద్యార్థులు ఆమె ను ఆదర్శం గా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదుగాలని అన్నారు. పూలే దంపతులుసంఘ సంస్కర్తలు అని అన్నారు. పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు వై.జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ సంఘంలో మహిళ ఉపాధ్యాయులకు ప్రముఖంగా గుర్తింపు ఉంటుందని వారి కోసము సంఘము ద్వారా ఇప్పటికే ఐదు ప్రత్యేక క్యాజువల్ సెలవులు 90 రోజుల చైల్డ్ కేర్ లీవులు సాధించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే చైల్డ్ కేర్ లీవులు 180 కి పెంచి సర్వీసు మొత్తంలో వినియోగించుకునే విధంగా సంఘం క ృషి చేస్తుందని అన్నారు. మహిళా ఉపాధ్యాయుల ఆశీర్వాదంతో భవిష్యత్తులో అన్ని సమస్యల పరిష్కారం కోసం సంఘం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేటర్ అధ్యక్షురాలు వరలక్ష్మి పట్టణ అధ్యక్షురాలు వాణిశ్రీ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనీఫ్, నారాయణ పేట పట్టణ ప్రధాన కార్యదర్శి జహీరోద్దీన్, మండలం అధ్యక్షులు ఎం. రఘువీర్, ప్రధాన కార్యదర్శి ఎం. జనార్దన్, దామర్ గిద్ద ప్రధాన కార్యదర్శి రమేష్, ఉట్కూర్ ప్రధాన కార్యదర్శి నర్సింహా రెడ్డి, జిల్లా, రాష్ట్ర బాధ్యులు నర్సింగ్ రావు, నరేష్,అరవింద్ కుమార్ భాగ్యరాజు, ప్రసాద్, సాయిలు, వెంకటప్ప, శ్రీనివాస్, మహిళా ఉపాధ్యాయ బ ృందం పాల్గొన్నారు.

## మేకలకు గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణీ



**నర్వ సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పశు వైద్య శాఖలో గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నర్వ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ వాకిడి శ్రీహరి ఆదేశాల మేరకు పశువైద్య శాలలో గొర్రెలకు మేకలకు ఉచితంగా నట్టలు నివారణ మందుల పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో పశువైద్యశాల వైద్యుడు డాక్టర్ శరత్ నాయుడు, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ ఉపాధ్యక్షులు శరణప్ప, మరియు గ్రామ సర్పంచ్ టీ. హనుమంత్ రెడ్డి, ఉపసర్పంచ్ దండు అజయ్ కుమార్, దండు అయ్యప్ప నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు మెంబర్లు గ్రామ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్,
కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్,
కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా :
ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757